FOR ADS.......
ఆకాంక్ష
CONTACT : 8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :123 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ మంగళవారం- 23 -డిసెంబర్ - 2025

## జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనపై హైకోర్టు వ్యాఖ్యలు



వార్డుల పునర్వ్యవస్థీకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల కొట్టివేత

ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పిన హైకోర్టు

డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర?యం

ఢిల్లి : జీహెచ్‌ఎంసీ వార్డుల పునర్వ్యవస్థీకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై హైకోర్టులో విచారణ జరిగింది. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర?యం తీసుకుంది. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం తెలిపింది. మిగతా..2లో

## కళలను ప్రోత్సహించడమే లక్ష్యం - జనవరిలో 'ఆవకాయ్' ఉత్సవాలు



క ృషా? నదీ తీరంలో "ఆవకాయ్" పేరుతో ఉత్సవాలు

సాంస్కృతిక, సినీ వైభవాన్నితెలిపేలా కార్యక్రమాలు – సినీ పరిశ్రమ సమస్యలపై చర్యలు తీసుకుంటామన్న మంత్రి –

ఉగాది నాటికి నంది అవార్డులు అందిస్తామని స్పష్టం

అమరావతి : రాజధాని అమరావతి బ్రాండింగ్?ను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడం సహా తెలుగు సినిమా సాహిత్యం, కళల ప్రదర్శనను ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. జనవరి 8 నుంచి 10వ తేదీ వరకు అమరావతిలో ఆవకాయ్ పేరిట ఉత్సవం నిర్వహించాలని నిర?యించింది. విజయవాడలోని క ృషా?నదీ తీరం మిగతా..2లో

## అదానీ, అంబానీల కోసమే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారు



- జీ రామ్ జీ చట్టాన్ని తీసుకురావడంపై సీతక్క ఫైర్
- గాంధీ పేరు తీసేసి ఆయనను మరోసారి హత్య చేశారన్న సీతక్క
- పథకాన్ని కాపాడాలని అన్ని గ్రామాల్లో తీర్మానం చేస్తామని వెల్లడి

హైదరాబాద్: జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడంపై మిగతా..2లో

# అసెంబ్లీ సమావేశాలపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ

పాలమూరు రంగారెడ్డి విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను బలంగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.



హైదరాబాద్, డిసెంబరు 22 : పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంత ృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో ఇవాళ(సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర?ంయిందామని పేర్కొన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో క ృషా?, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## అమరావతిలో కొత్త ప్రాజెక్టులు.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో సోమవారం సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.



అమరావతి, డిసెంబరు 22 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్ష్యంలో ఇవాళ(సోమవారం) సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా..2లో

## సామాన్యులను దోచుకునే ఏ అవకాశాన్ని మోదీ ప్రభుత్వం వదలడం లేదు



- ప్రయాణికుల భద్రత గాలికి
- కవచ్ అమలు నామమాత్రం
- చార్జీల పెంపుపై కాంగ్రెస్ అధ్యక్షుడి తీవ్ర ధ్వజం

ఢిల్లి : రైల్వే చార్జీలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యంపై కాంగ్రెస్ అధ్యక్షుడు

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు మరోసారి నోటీసులు

- ట్రయల్ కోర్టు తీర్పును సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన
- స్పందించాలంటూ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు
- మార్చి 12 నాటికి వాయిదా



ఢిల్లి : నేషనల్ హెరాల్డ్? కేసులో ట్రయల్? కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్?పై స్పందించాలని కాంగ్రెస్? అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. డిసెంబర్ 16న ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వుపై స్టే కోరుతూ దాఖలు చేసిన పిటిషన్?పై జస్టిస్? రవీంద్ర దూదేజా నోటీసులు జారీ చేశారు. కాగా, ఈ పిటిషన్? తదుపరి విచారణను 2026 మార్చి 12 నాటికి వాయిదా వేసింది ఢిల్లీ హైకోర్టు . తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించగా, గాంధీ తరపున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, చీమా హాజరయ్యారు.

**చట్టప్రకారం పరిగణనలోకి తీసుకోవడం కుదరదని ట్రయల్ కోర్టు తీర్పు** మిగతా..2లో

## భారత్-న్యూజిలాండ్ మధ్య కుదిరిన స్వేఛా వాణిజ్య ఒప్పందం

- ఇండియా– న్యూజిలాండ్ మధ్య ట్రేడ్ డీల్
- న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో ఫోన్‌లో సంభాషించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ
- ఈ మేరకు ఇరుదేశాల మధ్య కుదిరిన స్వేఛా వాణిజ్య ఒప్పందం



ఢిల్లి : భారత్–న్యూజిలాండ్ మధ్య స్వేఛా ేవాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్?తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. ఈ క్రమంలో ఇరుదేశాల నాయకులు సంయుక్తంగా భారత్– న్యూజిలాండ్ స్వేఛా ేవాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు. స్వేఛా ేవాణిజ్య ఒప్పందం రెండు దేశాల మధ్య ఎక్కువ వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణ,

## మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తున్నారు



- చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారన్న అనిత
- నేర ప్రవ ృత్తిని పెంపొందిస్తున్నారని మండిపాటు
- వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీకి ప్రజలు బుద్ధి చెబుతారని వ్యాఖ్య

# కేసీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు..

## ఉత్తమ్ స్ట్రాంగ్ వార్నింగ్

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.
- కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు.



పెద్దపల్లి జిల్లా, డిసెంబరు22 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. మిగతా..2లో

## హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది... ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము



- ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది
- హైదరాబాద్ పర్యటన ముగించుకుని సోమవారం ఢిల్లీకి తిరుగుపయనం
- హకీంపేట ఎయిర్‌పోర్టులో వీడ్కోలు పలికిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి
- పర్యటనలో భాగంగా పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి

హైదరాబాద్:హైదరాబాదులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది సోమవారంతో ముగిసింది. ఈ సాయంత్రం హైదరాబాద్ పర్యటనను ముగించుకుని ఆమె ఢిల్లీకి తిరుగుప యనమయ్యారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తెలంగాణ గవర్నర్ జిషు? దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తున్నారు

వైసీపీ బాధ్యతారహితమైన ప్రతిపక్షంగా తయారైందని మండిపడ్డారు. చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారని విమర్శించారు. మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తూ వారిలో నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని దుయ్యబట్టారు. రౌడీ మూకలను కంట్రోల్ చేయడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసులకు సవాలుగా మారిందని అన్నారు. వైద్య కళాశాలల పీపీపీ విధానంలో భాగస్వాములైన వారిని అరెస్ట్ చేస్తామని జగన్ వార్నింగ్ ఇవ్వడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లోనే వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని, వచ్చే ఎన్నికల్లో కూడా మరోసారి బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్రాన్ని గంజాయి రహితంగా మార్చేందుకు ఈగల్ టీమ్ ను ఏర్పాటు చేశామని అనిత చెప్పారు. గంజాయి సాగును జీరోకు తీసుకొచ్చామని తెలిపారు. గంజాయి రవాణా చేసేవారిని పట్టుకుని కేసులు పెడుతున్నామని చెప్పారు. వైసీపీ నాయకులపై తాము కక్ష పెట్టుకోలేదని... కక్షసాధింపులకు పాల్పడితే వైసీపీ నాయకులు రోడ్లపై తిరుగుతారా? అని ప్రశ్నించారు.

## జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై హైకోర్టు వ్యాఖ్యలు

అయితే ఆ నివేదికను బహిర్గతం చేయలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇటీవల కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటి వరకు అందిన 3,100 అభ్యంతరాలను పరిష్కరిస్తున్నామని ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది.

## అమరావతిలో కొత్త ప్రాజెక్టులు..
## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..!

ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల టెండర్లను పిలిచే అంశంపై అథారిటీ సమావేశంలో చర్చించారు. రాజధానిలో అఖిలభారత సర్వీసు అధికారుల నివాసాలు, న్యాయమూర్తుల నివాసాల వద్ద అదనపు నిర్మాణాలపైనా సమీక్షించనున్నారు సీఆర్డీఏ అథారిటీ. ఏపీసీఆర్డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలనా వ్యయం మంజూరుపై సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో మాట్లాడారు. రాజధానిలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖకు చెందిన యోగా, నేచురోపతి సెంటర్ నిర్మాణంతో పాటు పలు భూ కేటాయింపులకు సంబంధించి మంత్రుల ఉపసంఘం తీసుకున్న నిర?యాలపై చర్చించారు. అమరావతిలో పంపింగ్ స్టేషన్లు, జోన్ 8లోని ఎల్పీఎస్ పనులకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. ఈ క్రమంలోనే జరీబు- మెట్ట భూముల వర్గీకరణపై రాష్ట్ర స్థాయి కమిటీని నియమించే అంశంపై నిర?యం తీసుకోనుంది అథారిటీ సమావేశం. ఈ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీఎల్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కళలను ప్రోత్సహించడమే లక్ష్యం
## జనవరిలో 'ఆవకాయ్' ఉత్సవాలు

పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో ఉత్సవాలను నిర్వహించాలని నిర?యించింది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో అమరావతి ప్రాంతంలో ఆవకాయ్ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. తెలుగు సినిమా సాహిత్యం, కళల ప్రదర్శన సహా సినిమా, సాహిత్యం, కవిత్వం, సంగీతం, న ృత్యం, థియేటర్, సాంస్క ృతిక సంభాషణలతో ప్రోత్సహించేందుకు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

### ఉగాది నాటికి నంది అవార్డులు: మంత్రి కందుల దుర్గేశ్

అమరావతి ఆవకాయ్ ఉత్సవాలు టీమ్ వర్క్స్ ఆర్ట్స్ భాగస్వామ్యంతో రాష్ట్ర టూరిజం అసోషియేషన్ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో పోస్టర్?ను మంత్రి కందుల దుర్గేశ్ ఆవిష్కరించారు. పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి అజైయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి పాల్గొన్నారు. ఆంధ్రుల సాంస్కృతికి వైభవాన్ని నిలబెట్టడం, కళలను ప్రోత్సహించడం కోసం అమరావతి ఆవకాయ్ ఉత్సవాలు ఏటా నిర్వహిస్తామన్నారు. నాటి కళలను ప్రోత్సహించడమే లక్ష్యం: పద్యం, సాహిత్యం, న ృత్యం, గానం, సినిమా తదితర విభాగాల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కళల గొప్పదనాన్ని తెలియజేయడం, వినూత్న విధానాలు అవలంభించడం కోసం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉచిత ఎంట్రీ ఉంటుందని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మంత్రి కోరారు. కళాసాంస్క ృతిక వైభవాన్ని నిలబెట్టుకోవడం, భావితరాలకు అందించడమే లక్ష్యంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జానపదాలు, తోలు బొమ్మలాటలు, బుర్రకథలు లాంటి కళలు కనుమరుగు అవుతున్నాయనీ, అంతరిస్తున్న పాతకాలపు నాటి కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ తరహా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నంది అవార్డులు ఇస్తాం: సినీ నటీనటులను ప్రోత్సహించేందుకు నంది అవార్డులను ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా ఉన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?కు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ ఏడాది నంది అవార్డులు తప్పకుండా ఇస్తామని దుర్గేశ్ వెల్లడించారు. ఏ విధానం ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడుతుందో ఆ తరహా ఆలోచన చేసి నిర?యం తీసుకోవాలని నిర్మాతలకు సూచించానని దుర్గేశ్ వివరించారు. తదుపరి సమావేశంలోనూ నంది అవార్డుల విషయంపై ఓ స్పష్టత వస్తుందని మంత్రి దుర్గేశ్ తెలిపారు. ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివ ృద్ధికి కట్టుబడి ఉన్నాం. త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి దుర్గేశ్ అన్నారు. దీనికి సంబంధించి డ్రాఫ్ట్ పాలసీ రూపొందిస్తున్నాం. సినీ నిర్మాతల ప్రతిపాదనలనూ జోడించి, అందరితో పాటు చర్చించిన అనంతరం దీనిని తీసుకొస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివ ృద్ధికి అపార అవకాశాలున్నాయని కొనియాడారు. సినీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్దఎత్తున ముందుకొచ్చేలా పాలసీలో పలు రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తామని మంత్రి తెలిపారు. సినీ పరిశ్రమ సంబంధించి ఏ విధమైన సాయాన్ని కోరుకుంటున్నారో ప్రతిపాదనలు తీసుకురావాలని నిర్మాతలను కోరామని అన్నారు. ప్రతిపాదనలతో సమగ్ర అధ్యయనం చేసి సీఎంతో చర్చించి సరికొత్త పాలసీని ప్రకటిస్తామని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివ ృద్ధికి నిర్మాతలు ముందుకు రావాలని మంత్రి దుర్గేశ్ కోరారు. ఇందుకోసం ఏపీలో అపార అవకాశాలున్నాయని చెప్పారు. స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు అంశంలో ప్రొడ్యూసర్లు ముందుకొస్తే ప్రభుత్వ సహకారాన్ని అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ అంశంపై త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి నిర?యం తీసుకుంటామని వివరించారు.

## అదానీ, అంబానీల కోసమే
## ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారు

విపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా తెలంగాణ మంత్రి సీతక్క ఈ అంశంపై మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టానికి కేంద్రం మహాత్మా గాంధీ పేరును తీసేసి, ఆయనను మరోసారి హత్య చేసిందని అన్నారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అదానీ, అంబానీల మైనింగ్ తవ్వకాలకు కూలీలను సరఫరా చేసేందుకే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని సీతక్క మండిపడ్డారు. ఈ చట్టాన్ని రక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడాలని అన్ని గ్రామాల్లో తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఈ నెల 27 లేదా 28 తేదీలో ర్యాలీలు నిర్వహిస్తామని చెప్పారు. వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించేందుకు, వలసలను అరికట్టేందుకు గత యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే... ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి ఉరి వేసిందని దుయ్యబట్టారు.

## ఈసీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు

రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా పనిచేయకుండా అడ్డుకోవడమే ఈసీ లక్ష్యమన్న బంగాల్ సీఎం- ఎస్ఐఆర్ ప్రక్రియలో గ్రాస్ ఎర్రర్స్ ఉన్నాయన్న మమత

ఎన్నికల కమిషన్ (ఈసీ) చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సాధారణంగా రెండేళ్లు పట్టే ప్రక్రియను కేవలం రెండు నెలల్లోనే పూర్తిచేయాలని తొందర పెట్టడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా పనిచేయకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా ఈసీ ఈ విధంగా వ్యవహరిస్తోందని మమతా వ్యాఖ్యానించారు. కోల్?కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో టీఎంసీ బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో మాట్లాడిన మమతా బెనర్జీ, ఎస్ఐఆర్ పేరుతో ఓ పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ ఆదేశాల ప్రకారమే ఈసీ పనిచేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియలో గ్రాస్ ఎర్రర్స్ ఉన్నాయని ఆమె అన్నారు.

1.5 కోట్ల ఓటర్ల పేర్లు తొలగించే యత్నం?

బీజేపీ లక్ష్యం పశ్చిమ బెంగాల్‌లో దాదాపు 1.5 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించడమేనని మమతా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నమని విమర్శించారు. ఓటు హక్కును లాక్కోవడం అంటే ప్రజల స్వరం నొక్కివేయడమేని ఆమె అన్నారు. అసోంలో ఎన్నికలు ఉన్నప్పటికీ అక్కడ ఎందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించలేదని మమతా ప్రశ్నించారు. ఎన్నికలు జరిగే అసోంలో ఎస్ఐఆర్ అవసరం లేదంటారా? మరి బంగాల్?లో మాత్రమే ఎందుకు తొందర? అని ఈసీ తీరుపై ఆమె అనుమానం వ్యక్తం చేశారు.

బయట నుంచి ప్రజలను తీసుకొస్తున్నారా?

బీజేపీ రాష్ట్రంలోకి బయట రాష్ట్రాల నుంచి ప్రజలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని మమతా ఆరోపించారు. "నిన్న బర్ద్వాన్‌లో బీహార్ రిజిస్ట్రేషన్ ఉన్న 50 మోటార్ బైకులు డెలివరీ అవుతుండటం నేను చూశాను. ఎన్నికల కోసం బయటి నుంచి జనాలను ఇక్కడికి తీసుకురావాలని చూస్తున్నారు" అని ఆమె అన్నారు. ఎస్ఐఆర్ విచారణల కోసం నియమించిన కేంద్ర అధికారులపై కూడా మమతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక భాషపై అవగాహన లేని వారిని మైక్రో అబ్జర్వర్లుగా నియమించడం సరికాదని, వారు రెండో దశ ధ ృవీకరణ ప్రక్రియ నిర్వహించడానికి అనర్హులని అన్నారు.

# సామాన్యులను దోచుకునే ఏ అవకాశాన్ని మోదీ ప్రభుత్వం వదలడం లేదు

మొదటి పేజి తరువాయి

మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం సామాన్య ప్రజలను దోచుకోవడానికి ఏ చిన్న అవకాశాన్ని కూడా వదలడం లేదని ఆరోపించారు. భారతీయ రైల్వే ప్రస్తుతం నిర్లక్ష్యం, ఉదాసీనత, నకిలీ ప్రచారాలకు అడ్డాగా మారిందని ఎక్స్ వేదికగా ఆయన ధ్వజమెత్తారు. కేంద్ర బడ్జెట్‌కు కొద్ది రోజుల ముందు చార్జీలు పెంచడం దారుణమని, ఇది ఏడాదిలో రెండోసారి చేసిన పెంపు అని గుర్తు చేశారు. రైల్వేకు ప్రత్యేక బడ్జెట్ రద్దు చేసినప్పటి నుంచి జవాబుదారీతనం పూర్తిగా నశించిందని ఖర్గే విమర్శించారు.

### 'ప్రాణాలతో చెలగాటం'

రైల్వే భద్రతపైనా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. రైలు ప్రయాణం ఇప్పుడు సురక్షితం కాదని, అది ప్రాణాలతో చేసే జూదంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం, 2014 నుంచి 2023 మధ్య కాలంలో రైలు ప్రమాదాల్లో ఏకంగా 2.18 లక్షల మంది మరణించారని గుర్తు చేశారు. 'కవచ్' భద్రతా వ్యవస్థ గురించి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని, కానీ ఆచరణలో అది శూన్యమని విమర్శించారు. ఐదేళ్లుగా ప్రచారం చేస్తున్నా, కేవలం 3 శాతం రూట్లలో, 1 శాతం రైళ్లలో మాత్రమే కవచ్ అందుబాటులో ఉందని తెలిపారు.



### 'ఉద్యోగాలు లేవు, అభివృద్ధి లేదు'

రైల్వేలో ఖాళీలు, అభివ ృద్ధి పనులపైనా ఖర్గే విమర్శలు గుప్పించారు. రైల్వేలో 3.16 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. యువత శాశ్వత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం మాత్రం కాంట్రాక్టు నియామకాలను పెంచుతోందని ఆరోపించారు. 'అమ ృత్ భారత్' పథకం కింద 453 స్టేషన్లను అభివ ృద్ధి చేస్తామని చెప్పి, ఇప్పటివరకు కేవలం ఒక్క స్టేషన్‌ను మాత్రమే పూర్తి చేశారని ఎద్దేవా చేశారు. ఇది అభివ ృద్ధి పేరుతో జరుగుతున్న క్రూరమైన పరిహాసమని వ్యాఖ్యానించారు.

### వృద్ధుల జేబులకు చిల్లు

ఆర్థిక నిర్వహణపైనా ఖర్గే ప్రశ్నల వర్షం కురిపించారు. కాగ్ నివేదిక ప్రకారం రైల్వే రూ. 2,604 కోట్ల నష్టాల్లో ఉందని తెలిపారు. సీనియర్ సిటిజన్లకు రాయితీలు ఎత్తివేసి వ ృద్ధ ప్రయాణికుల నుంచి అదనంగా రూ. 8,913 కోట్లు వసూలు చేశారని మండిపడ్డారు. వందే భారత్ రైళ్లు గంటకు 160 కి.మీ వేగంతో వెళ్తాయని ప్రచారం చేసుకుంటున్నా, వాస్తవానికి సగటున 76 కి.మీ వేగంతోనే నడుస్తున్నాయని విమర్శించారు. రీల్స్ కోసం స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో పనితీరు లేదన్నారు.

### రైల్వే శాఖ వివరణ ఇదీ

మరోవైపు, చార్జీల పెంపుపై రైల్వే శాఖ ఆదివారం వివరణ ఇచ్చింది. పెరిగిన నిర్వహణ ఖర్చుల ద ృష్ట్యా చార్జీలను సవరించినట్లు తెలిపింది. డిసెంబర్ 26 నుంచి కొత్త చార్జీలు అమల్లోకి వస్తాయని చెప్పింది. సబర్బన్ సర్వీసులు, సీజన్ టికెట్లు, 215 కిలోమీటర్ల లోపు ప్రయాణించే ఆర్డినరీ తరగతి ప్రయాణికులకు ఎలాంటి పెంపు ఉండదు. 215 కి.మీ దాటితే ఆర్డినరీ తరగతిలో కిలోమీటరుకు ఒక పైసా పెరుగుతుంది. మెయిల్/ఎక్స్ ప్రెస్ నాన్-ఏసీ, ఏసీ తరగతుల్లో కిలోమీటరుకు రెండు పైసలు చొప్పున చార్జీలు పెంచారు. ఈ సవరణ ద్వారా రైల్వేకు అదనంగా రూ. 600 కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా. ఉదాహరణకు 500 కిలోమీటర్ల నాన్-ఏసీ ప్రయాణానికి కేవలం రూ. 10 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

# భారత్-న్యూజిలాండ్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

మొదటి పేజి తరువాయి

భాగస్వామ్య అవకాశాలకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని ఇరుదేశాధినేతలు అభిప్రాయపడ్డారు.

### తొమ్మిది నెల్లలోనే కుదిరిన ట్రేడ్ డీల్

2025 మార్చిలో న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ భారత పర్యటనకు వచ్చారు. ఆ సమయంలో భారత్-న్యూజిలాండ్ మధ్య వాణిజ్య చర్చలు ప్రారంభమయ్యాయి. అయితే 9 నెలల రికార్డు సమయంలోనే భారత్-న్యూజిలాండ్ మధ్య కుదిరింది. ఇది ఇరు దేశాల రాజకీయ సంకల్పాన్ని, వ్యూహాత్మక అవగాహనను ప్రతిబింబిస్తుందని కివీస్, భారత్ ప్రధానులు లక్సన్, నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. ఈ ట్రేడ్ డీల్ భారత్- న్యూజిలాండ్ మధ్య ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెంచుతుంది. ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సరికొత్త ఆవిష్కరణలు, సప్లై చైన్ సిస్టమ్ సహకారానికి కొత్త ఊపునివ్వనుంది. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేస్తుంది. వివిధ రంగాలలో రెండు దేశాల ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, ఎంఎస్‌ఎంఈలు, విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తుంది.

### భారత్?లో కివీస్ భారీగా పెట్టుబడులు

ఇరుదేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత రాబోయే ఐదేళ్లలో ప్రస్తుత ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని ఇరు దేశాల నాయకులు నిర?యించారు. అలాగే న్యూజిలాండ్ రాబోయే 15 ఏళ్లలో భారత్ లో 20 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. క్రీడలు, విద్య, ప్రజా సంబంధాలు వంటి ద్వైపాక్షిక సహకార రంగాలలో సాధించిన పురోగతిని కూడా నాయకులు స్వాగతించారు.

### 'వరల్డ్?లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భారత్ ఒకటి'

భారత్?తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కొనియాడారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్?లో మాట్లాడినట్లు వెల్లడించారు. "న్యూజిలాండ్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన తర్వాత నేను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఫోన్ కాల్ మాట్లాడాను. ఈ డీల్ ద్వారా భారత్ కు న్యూజిలాండ్ నుంచి ఎగుమతయ్యే 95 శాతం ఉత్పత్తులపై సుంకాలను ఇండియా తగ్గిస్తుంది లేదా తొలగిస్తుంది. రాబోయే రెండు దశాబ్దాలలో భారత్ కు న్యూజిలాండ్ ఎగుమతులు సంవత్సరానికి 1.1 బిలియన్ డాలర్లు నుంచి 1.3 బిలియన్ డాలర్లు వరకు పెరుగుతాయి. ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెరగడం వల్ల న్యూజిలాండ్ పౌరులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు, మెరుగైన వేతనాలు లభిస్తాయి" అని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ట్రేడ్ డీల్ రెండు దేశాల మధ్య బలమైన స్నేహాన్ని తెలియజేస్తుందని లక్సన్ అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వ ృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న భారత్ లోని 140 కోట్ల మంది వినియోగదారులకు న్యూజిలాండ్ వ్యాపార సంస్థలు చేరువయ్యేందుకు ఈ ఒప్పందం గొప్ప అవకాశమని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం అవిశ్రాంతంగా క ృషి చేస్తోందన్నారు. ఇలాంటి కొత్త వాణిజ్య ఒప్పందాలు దేశ ఆర్థిక వ్యవస్థను అభివ ృద్ధి చేయడానికి సహాయపడతాయని తెలిపారు. తద్వారా న్యూజిలాండ్ పౌరులు ప్రగతి పథంలో సాగవచ్చని వెల్లడించారు.

### విద్యార్థులకు గుడ్?న్యూస్



అలాగే భారతీయ విద్యార్థులకు న్యూజిలాండ్ గుడ్ న్యూస్ చెప్పింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ మ్యాథమెటిక్స్ (%ుజువీ%) బ్యాచిలర్ గ్రాడ్యుయేట్లకు, మాస్టర్స్ గ్రాడ్యుయేట్లకు మూడేళ్ల వరకు, డాక్టరేట్ హోల్డర్లకు నాలుగు సంవత్సరాల వరకు పోస్ట్ స్టడీ వర్క్ వీసాలు లభించనున్నాయి. అదనంగా, కొత్త తాత్కాలిక ఉపాధి ప్రవేశ వీసా వచ్చింది. ఇది నైపుణ్యం కలిగిన వ ృత్తులలో ఉన్న 5,000 మంది భారతీయ నిపుణులు ఎప్పుడైనా మూడేళ్ల వరకు న్యూజిలాండ్ లో ఉండడానికి వీలు కల్పిస్తుంది. వీటిలో ఆయుష్ ప్రాక్టీషనర్లు, యోగా బోధకులు, భారతీయ చెఫ్ లు, మ్యూజిక్ టీచర్స్ వంటి భారతీయ ఐకానిక్ వ ృత్తులు, అలాగే ఐటీ, ఇంజినీరింగ్, ఆరోగ్య సంరక్షణ, విద్య, నిర్మాణం వంటి రంగాలు ఉన్నాయి. ఇటీవల కాలంలో పలు దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను చేసుకుంటూ దూసుకెళ్తోంది. కొద్ది రోజుల క్రితం ఒమన్ కు పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ, ఆ దేశంతో ట్రేడ్ డీల్ ను కుదుర్చుకున్నారు. అంతకుముందు యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, మారిషస్ వంటి దేశాలతోనూ ఒప్పందాలు కుదిరాయి. ఈ క్రమంలో భారత్ వేగంగా విశ్వసనీయమైన ప్రపంచ వాణిజ్య కేంద్రంగా మారుతోంది.

# నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు మరోసారి నోటీసులు

మొదటి పేజి తరువాయి

అంతకుముందు నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. మనీలాండరింగ్ యాక్ట్ కింద ఈడీ దాఖలు చేసిన ఫిర్యాదును కొనసాగించలేమని కోర్టు అభిప్రాయపడింది. ప్రైవేటు వ్యక్తి చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు జరిపి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసినట్లు ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే అన్నారు. చట్టప్రకారం దీనిని పరిగణనలోకి తీసుకోవడం కుదరదని స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే దిల్లీ ఆర్థిక నేరాల విభాగం ఎఫ్?ఐఆర్ నమోదు చేసిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, అలాంటప్పుడు ఈడీ ఛార్జ్‌షీట్ ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటు చర్యే అవుతుందన్నారు.

### ఏంటీ కేసు?

1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక నేషనల్ హెరాల్డ్?లో అవకతవకలు జరిగాయంటూ 2012లో బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి పిటిషన్?ను దాఖలు చేశారు. ఆ తర్వాత ఈ నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (%ూజీ%) సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ తేల్చింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ ఏజెఎల్? సంస్థకు



చెందిన రూ.2000 విలువైన స్థలాలను కేవలం రూ.50 లక్షలకే దక్కించుకున్నట్లు అభియోగాలు మోపింది. వైఐఎల్?లో రాహుల్?కు 38శాతం, సోనియాకు 38శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99 శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీ చేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమని ఈడీ ప్రధానంగా ఆరోపిస్తోంది.

### 2021 నుంచి సాగుతున్న ఈడీ దర్యాప్తు

దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ 2021 నుంచి అధికారికంగా దర్యాప్తును ప్రారంభించింది. 2025 ఏప్రిల్ 9న మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్లు 3, 4 కింద చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది. వారితో పాటు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతోపాటు యంగ్ ఇండియన్ అనే ఒక ప్రైవేటు కంపెనీ కుట్రకు, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. కాగా మోతీలాల్ వోరా 2020లో, ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మరణించారు.

### హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది... ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామక ృషా?రావు, డీజీపీ బి. శివధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నత స్థాయి సివిల్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రయాణం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి హకీంపేట ఎయిర్‌బేస్ వరకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. శీతాకాల విడిది కోసం డిసెంబర్ 17న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 19న రామోజీ ఫిల్మ్ సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించారు. 20న బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. 21న రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోమ్' విందును ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా రాష్ట్రపతి శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ సమయంలో రాష్ట్రపతి నిలయం నుంచే అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. 1860లో నిర్మించిన ఈ భవనం, 1948లో హైదరాబాద్ భారత్‌లో విలీనమైన తర్వాత రాష్ట్రపతి విడిది కేంద్రంగా మారింది.

# కేసీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు.. ఉత్తమ్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఇవాళ(సోమవారం)పెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

హరీశ్‌రావు పేరు మార్చుకో..

'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. క ృషా? జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.



ఎస్ఎల్‌బీసీ ఎందుకు పూర్తి చేయలేదు..

'పాలమూరు, డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు. కేసీఆర్, హరీశ్‌రావు బరితెగించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ అప్పులు తీర్చడానికి మా ప్రభుత్వం ఏడాదికి రూ.16 వేల కోట్లు కడుతుంది. కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. సిగ్గులేకుండా మళ్లీ ఇప్పుడు కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడుతున్నారు. 45 టీఎంసీల లేఖ కొత్తది కాదు... బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న దానినే మేము లేఖలో రాశాం. 90 టీఎంసీలను గతంలో కేసీఆరే డివైడ్ చేసి 45టీఎంసీలుగా చేశారు. పాలమూరుకు ఇప్పటికీ పూర్తిగా పర్యావరణం అనుమతులు రాలేదు. పదేళ్ల పాటు పాలమూరు పూర్తి చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసింది కేసీఆరే. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90శాతం పనులు పూర్తి అయితే... ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఎందుకు ఇవ్వలేదు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

# సంపాదకీయం

## జీవించి ఉండటానికి నన్ను నేను ఒప్పించుకునే ప్రయత్నం నా కవిత్వం

మనుష్యులు తమతమ రోజువారీ యుద్ధాలను దాటడానికి పోరాటం ఎంత ముఖ్యమో పోనివ్వాలనే చూపూ అంతే ముఖ్య మని తెలిసిన కవి బివివి ప్రసాద్. అందుకే గెలుపు జ్వరం పట్టిన లోకంలో, ఓడిపోవడానికే ఎక్కువ ధైర్యం కావాలని ఇప్పటికి ఎన్నో యేళ్ళ క్రితమే తన కవిత్వంలో చెప్పగలిగారు. లోపలి ప్రపంచంతో నిజాయితీగా సాగే సంభాషణల్లో, కొంత ఆనందమూ, కొంత దిగులూ, కొంత ఆశా కొంత వెలితీ అన్నీ తెరలు తెరలుగా తనలోనే వచ్చిపోవడం మనిషికి తెలుస్తుంది. ఆ ఉద్వేగాల ఉధృతిని అర్థం చేసుకునేందుకు ఉపకరించే తాత్విక అన్వేషణతోకూడిన కవిత్వం బివివి గారిది. లోపలి మనిషిపట్లా, లోకంపట్లా, దయాపూరితమైన చూపును, ఆలోచనను, మెలకువను ఈ కవిత్వంలో నేను చూశాను. సీతాకోక రెక్కల్లోని ఆశను, వర్షపు చినుకుల సంగీతాన్ని, వెన్నెలరాత్రుల నిశ్శబ్దంలోని గాఢమైన శాంతిని ఈ పదాల్లో నుండీ అందుకున్నాను. బివివి ప్రసాద్ కొత్త కవిత్వ సంపుటి 'సృష్టి' విడుదలైన సందర్భంగా ఆయనతో ఇంటర్వ్యూ.

'ఆకాశం' సంపుటితో మొదలై మీ కవిత్వ సంపుటుల్లో మీదైన శైలి ప్రస్ఫుటంగా కనపడుతూ వస్తోంది. దీని వెనుక ఉన్న సాధన, ప్రభావాలను చెప్పండి. 'ఆకాశం' రాసేనాటికి, శిల్పపరమైన ఎలాంటి కండిషన్ లేకుండా, నన్ను నేను వాక్యాల్లోకి తెరుచుకోవటం కొంత చాతనైంది అనుకుంటాను. అయితే నా వాక్యం నేను కనుగొనడానికి సహాయపడినవారు ముఖ్యంగా టాగోర్, ఖలీల్ జిబ్రాన్. పరమ ఉదాత్తమైనదాన్నే కవితా సమయంలో తాకాలని నేర్పారు వారు. తర్వాత ఇస్మాయిల్. కవిత్వంలోకి అనుభవాన్ని అనువదించడం, ప్రధానంగా, ఆయన నుండి వచ్చిందనుకుంటాను. మొదటి సంపుటి 'ఆరాధన'లోని కవితలలో ఏకరూప్యత లేకపోవటం గమనిస్తే, నాదైన వాక్యం కోసం తపన పడటం తెలుస్తుంది. 'నేనే ఈ క్షణం' సంపుటిలోని కవితల కాలంలోనే, విస్తృతంగా సాధన చేసిన హైకూ ప్రక్రియ నేర్పింది. గనుక జపనీయ కవుల ప్రభావం కూడా నా వాక్యాల్లో ఉండవచ్చును. శ్రీ రమణమహర్షి బోధించిన ప్రశ్న 'నేనెవరు' నా తాత్విక అన్వేషణకి మూలం. ఆ 'నేను'ను గురించి విస్తృతంగా, లోతుగా వివరించిన నిసర్గదత్త మహరాజ్‌ని చదవటం స్పష్టతనిచ్చింది. 'నేను'ను మరింత సూక్ష్మంగా బోధించినవారు శ్రీకాళహస్తిలోని సుబ్రహ్మణ్యంగారు. పూర్వ ఋషుల బోధలు, ఎకార్ట్ టోలీ వంటి ఆధునిక ద్రష్టల సూచనలు కూడా నా వెదుకులాటకి సహాయపడుతున్నాయి అనుకుంటాను. అయితే, అంతిమంగా ఎవరైనా తమదైన స్పష్టత, వెలుగు తామే పొందాల్సి ఉందనిపిస్తుంది. రూమి, టాగోర్ లాంటి తాత్వికకవుల్లో దైవం కోసం, దైవానుగ్రహం కోసం, సన్నిధి కోసం వెదుకులాట ఉంటుంది. మీ అన్వేషణకు దైవం కేంద్రం కాదు. ఎందుకు? పూర్వ తాత్వికకవులు సత్యాన్ని దైవంగా, గా, చూడబడేదిగా తలచటం ఎక్కువ, కొన్ని మినహాయింపులున్నా. సత్యం అని, చూసేవాడు అని, నేనే సత్యమని జ్ఞానులు చెబుతారు. కనక, నా ప్రయత్నమంతా నన్ను నేను తెలుసుకోవటం వైపే, నేను నేనుగా ఉండటం వైపే ఉంటుంది. రమణమహర్షి తనలో తాను సంస్థితం కావటం అంటారు. తెలియటం కూడా కాదు, అదిగా ఉండటం. అది సర్వ దర్శనాల లక్ష్యంగా తోచింది. ఒక ఆబ్జెక్ట్‌ని కవిత్వం చేయటంలో వెసులుబాటు ఉంటుంది. 'నేను'కీ ఆ వస్తువుకీ మధ్యనున్న ఖాళీలో ఎన్ని ఊహలైనా, నాటకీయత అయినా, ఎంత రసమైనా చొప్పించవచ్చును. కానీ 'నేను'ను కవిత్వం చేయటం దుస్సాధ్యం. కానీ, ప్రసాద్ అనే నేను, ఏమీకాని నేనుగా ఉండాలనుకున్నపుడు ఆ ప్రయత్నం, వెదుకులాట, దుఃఖం, ఆనందం కవిత్వంగా మారే వీలు కలుగుతుంది. ఆ చలనాలు కేవలం బౌద్ధికం కాకుండా, హృదయగతమైనప్పుడు అది కవిత్వంగా పండుతుంది. మీ కవితల్లో అధికభాగం 'నువ్వు' అని సంబోధిస్తూ రాస్తారు. దీనికేమైనా ప్రత్యేకమైన కారణం ఉందా? నా కవిత్వం నాతో నేను జరిపే సంభాషణ. కవిగా ఉన్న తాను, ఒంటరి తనతో జరిపే సంభాషణలో కవి, ఒంటరి మనిషిని ఉద్దేశించి చెబుతుంటాడు. ఈ ధోరణి ఉద్దేశపూర్వకంగా కాకుండా, సహజంగా నాలో ఏర్పడిందనుకుంటాను. గాఢమైన అనుభవంతో నిండిన ఒక మనిషి సాంత్వనగా పలుకుతున్న మాటల్లా వినపడుతుంది మీ కవిత్వం, అదే సమయంలో వాక్యాలు బోధ చేస్తున్నట్లు కూడా ఉండవు. ఇది ఎలా నిర్వహిస్తారు.

# పన్ను విధానాల్లో మార్పే విరుగుడు



ప్రపంచంలో ఆర్థిక అసమానతలు తగ్గడం లేదు. వివిధ దేశాలు, ధనికులు పేదలు, స్త్రీపురుషులు, విద్య, ఆరోగ్యం.. అన్నింట్లోనూ అంతరాలు పెరుగుతూనే ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ అసమానతలను పెంచి పోషించేలా ఉందని పారిస్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో సీనియర్ ఆర్థిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ లుకాస్ ఛాన్సల్ పేర్కొన్నారు. భారతదేశంలోనూ అసమానతలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. అంతరాలు తగ్గకపోవడానికి కారణాలు తదితర అంశాలపై ప్రపంచవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలకు చెందిన సుమారు 200 మంది ఆర్థిక శాస్త్రవేత్తలు, గణాంక నిపుణులు కలిసి 'ప్రపంచ అసమానతల నివేదిక-2026'ను రూపొందించారు. 'వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్' ఆధ్వర్యంలో జరిగిన ఈ అధ్యయనానికి లుకాస్, ప్రముఖ ఆర్థికవేత్తలు థామస్ పికెట్టి, రొవాడియా మెగ్రిఫ్, రికార్డో నాయకత్వం వహించారు. ఈ అధ్యయన సమన్వయకర్త ప్రొఫెసర్ లుకాస్ ఛాన్సల్ 'ఈనాడు ప్రత్యేక ప్రతినిధి' ఎం.ఎల్.నరసింహారెడ్డికి ఇచ్చిన ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు...

అసమానతలపై అధ్యయనంలో తేలిన ప్రధానాంశాలేంటి?

ప్రపంచ జనాభాలోని మొదటి పదిశాతం మంది ఆదాయం మిగిలిన 90 శాతం మంది ఆదాయం కంటే చాలా ఎక్కువగా ఉంది. దిగువన ఉన్న యాభైశాతం పేదలు మొత్తం ప్రపంచ ఆదాయంలో పదిశాతంలోపే పొందుతున్నారు. సంపద మరింత కేంద్రీక ృతమై ఉంది. పైన ఉన్న పదిశాతం మంది మూడోవంతు ప్రపంచ సంపదను కలిగి ఉన్నారు. దిగువన ఉన్న యాభైశాతం మంది చేతిలో ఉన్న సంపద కేవలం రెండుశాతమే. మరింత లోతుగా పరిశీలిస్తే పైన ఉన్న పదిశాతం మందిలో కూడా బాగా శ్రీమంతులైన 0.001 శాతం మల్టీమిలియనీర్స్- మొత్తం ప్రజల్లో సగం మంది చేతిలో ఉన్న సంపదకంటే మూడు రెట్లు ఎక్కువగా కలిగి ఉన్నారు. వీరి వాటా స్థిరంగా పెరుగుతోంది. అత్యంత సంపన్నులైన ఈ 0.001 శాతం(సుమారు 60వేలమంది) సంపద 1995లో 3.8శాతం ఉండగా, 2025 నాటికి 6.1శాతానికి పెరిగింది. దీన్ని బట్టే అసమానతలు ఎంత తీవ్రంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలూ జనవర్గాల నడుమ ఆర్థిక అసమానతలు ఏ స్థాయిలో ఉన్నాయి?

సంపదలో అసమానతలు 1990వ దశకం నుంచి తీవ్రరూపం దాల్చాయి. పేదల సంపద వ ృద్ధిలో ఓ మోస్తరు ప్రగతే కనిపిస్తోంటే, పై అంచెలో ఉన్నవారి సంపద చాలా ఎక్కువగా పెరుగుతోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై చాలా కొద్దిమందే ఆధిపత్యం చలాయిస్తున్నారు. మరోవైపు కోట్లమంది కనీస అవసరాలకూ నోచుకోలేకపోతున్నారు. వాతావరణ మార్పుల ప్రభావం విషయంలోనూ అసమానతలున్నాయి. స్త్రీ, పురుషుల మధ్య సైతం తీవ్ర అసమానతలు నెలకొన్నాయి. సగటున పురుషుడు గంటకు సంపాదించే మొత్తంలో మహిళ ఆర్జన 32 శాతం మాత్రమే. ఇంటిపనికి చేసే శ్రమను పరిగణనలోకి తీసుకొంటే ఈ తేడా ఎక్కువగానే ఉంటుంది. మహిళలు ఎక్కువ గంటలు పని చేస్తున్నా, తక్కువగానే ఆర్జిస్తున్నారు. మహిళలు సగటున వారానికి 53 గంటలు పని చేస్తే, పురుషులు 43 గంటలే శ్రమిస్తున్నారు. దేశాల మధ్య సైతం అసమానతలు అధికంగానే ఉన్నాయి. సబ్‌సహారా ఆఫ్రికాలో ఒక విద్యార్థిపై చేసే ఖర్చుకంటే అమెరికాలో 40 రెట్లు ఎక్కువ. చాలా దేశాల్లో ఇదే పరిస్థితి. ధనిక దేశాలు పేద దేశాల్లో ఎయిడ్ కింద ఖర్చు చేసేది జీడీపీలో 0.3 శాతం మాత్రమే. కానీ ఆయా దేశాల నుంచి తీసుకెళ్తున్నది ఒక శాతందాకా ఉంటోంది. అల్పాదాయ దేశాల్లో విద్య, వైద్యం, వాతావరణ మార్పుల నిరోధక కార్యక్రమాలను చేపట్టే పరిస్థితి కూడా లేదు.

సంపద, ఆదాయాలకు సంబంధించి భారతదేశంలో పరిస్థితేంటి?

ప్రపంచంలో అసమానతలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారత్ ఒకటి. పై అంచెలో ఉన్న పదిశాతం మంది జాతీయ ఆదాయంలో 58 శాతం వాటా కలిగి ఉండగా, దిగువన ఉన్న యాభై శాతం మంది వాటా 15 శాతం మాత్రమే. సంపద అసమానతలు ఇంకా ఎక్కువ. పదిశాతం మంది ధనికులు 65 శాతం సంపదను కలిగి ఉండగా, అగ్రశ్రేణిలోని ఒక శాతం మంది చేతిలో సుమారు 40 శాతం సంపద ఉంది. గడిచిన దశాబ్ద కాలంలో ఈ ఇరువర్గాల నడుమ ఆదాయ వ్యత్యాసాలు స్థిరంగా కొనసాగుతున్నాయి. మహిళా కార్మికుల భాగస్వామ్యం 15.7 శాతం మాత్రమే. మొత్తంగా భారత్‌లో ఆదాయం, సంపద, స్త్రీపురుష అసమానత్వం తీవ్రంగానే ఉన్నాయి.

అసమానతలను తగ్గించడానికి ఎలాంటి చర్యలు అవసరం?

ప్రభుత్వాలు అసమానతల గురించి మాట్లాడుతూనే ఉన్నా, సంపద మాత్రం కొందరి దగ్గరే మరింతగా పోగుపడుతోంది. పన్నుల విధానంలో ప్రభుత్వాలు ఆధునికతను అందిపుచ్చుకోకపోవడమే ఇందుకు కారణం. ఇక్కడ నేను ప్రపంచంలోని అన్ని ప్రభుత్వాల గురించీ మాట్లాడుతున్నాను. ధనిక, పేద దేశాలనే తేడా లేదు. సమాజం ఎదుర్కొంటున్న వాస్తవిక సవాళ్లను ఎదుర్కోవడానికి అవి సిద్ధంగా లేవు. ఆధునిక ప్రపంచంలో ఆర్థిక వనరుల చలన స్వభావాన్నిబట్టి పెట్టుబడులు ఒక దేశం నుంచి మరొక దేశానికి సులువుగా వెళ్లిపోతున్నాయి. అత్యంత సంపన్నులు పన్ను ఎగవేయడాన్ని ఇది సులభతరం చేస్తుంది. కాబట్టి పన్నుల విధానంలో ఆధునికత అంటే సంపదపై పన్ను విధించడమే. అత్యంత పై స్థాయిలో అసమానతలు విపరీతంగా పెరుగుతుండటంతో ఇలాంటి చర్యలు అవసరం.

### ప్రభుత్వాలు గట్టి నిర?యాలు తీసుకుని అమలు చేసే పరిస్థితి ఉందా?

ఈ విషయంలో ప్రభుత్వాలు ఇంకా సందేహిస్తున్నాయి. వేచి చూస్తున్నాయి. నిరుటి జీ20 సదస్సులో అత్యంత ధనికుల నుంచి అధిక మొత్తంలో ఆదాయపన్ను వసూలు చేయడంపై నిర్దుష్టమైన ప్రతిపాదనలు రావడం మంచి పరిణామం. ప్రపంచవ్యాప్తంగా శతాధిక కోటీశ్వరులపై రెండుశాతం కనీస పన్ను విధించాలన్న ప్రతిపాదనకు ఇది దారితీసింది. ఇలాంటి వాటిని అన్ని దేశాల్లో స్వఛ్ఛరేదంగా అమలు చేయవచ్చు. ఇవి జరగనంత వరకు అసమానతలు విపరీతంగా పెరుగుతూనే ఉంటాయి. ఇటీవలి కాలంలో ఆరోగ్యం, విద్యపై ఖర్చు పెట్టేందుకు ప్రభుత్వాల దగ్గర వనరులు ఉండటం లేదు. శ్రీమంతుల్లో చాలామంది పన్ను చెల్లించకపోవడం కూడా ఒక కారణమే. వారి నుంచి పన్నులు వసూలు చేస్తే ప్రజోపయోగ కార్యక్రమాలకు వనరులు పెరుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగిన సర్వేలన్నింట్లో అన్ని వర్గాలకు చెందిన అత్యధిక ప్రజలు ఈ విధానాలకు మద్దతు తెలిపారు. నాయకులు మాత్రం దీనికి సిద్ధంగా ఉన్నట్లు లేదు. కానీ ఏదో ఒక సమయంలో వాళ్లు కూడా ఒప్పుకొంటారు. నూతన పన్ను విధానాలే కాకుండా ప్రభుత్వాల దన్నుతో ప్రపంచవ్యాప్తంగా అసమానతల తగ్గింపును పర్యవేక్షించడానికి అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటు కావాలి.

# సవాళ్ళ మధ్య ఏపీ వృద్ధిరేటు సవారీ!



గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వ అధ్వాన్న ఆర్థిక విధానాలతో ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక అరాచకం రాజ్యమేలింది. జగన్ ఆర్థిక ఉగ్రవాదం పుణ్యమా అని రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయింది. రుణ చెల్లింపులు భారం రూ లక్ష కోట్లు దాటిపోయింది.204-205 రాజ్యాంగ అధికరణలను ఉల్లంఘించి, శాసనసభను దారితప్పించి నిధులు వ్యయంలో విశ ృంఖలంగా వ్యవహరించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని కాగ్ కూడా కడిగి పారేసింది. ఈ పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన సియం చంద్రబాబు పన్నులు బాదుడు జోలికి పోకుండా కొత్త ఆదాయ వనరులను అన్వేషిస్తూ,మూల ధన వ్యయాన్ని పెంచుతూ రాష్ట్రాన్ని ప్రగతి పట్టించే బ ృహత్తర భాధ్యతను తన భుజస్క%శీ%దాల పై వేసుకొన్నారు.

ఇండిగో... ఎవరి చేతగానితనమీ పతనం

దుబారా ఖర్చులకు దూరంగా వుంటూ, గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకొంటూ ఆంధ్రప్రదేశ్‌ని అభివ ృద్ధి బాట పట్టించడానికి ఏడాదిన్నరగా అలుపెరుగకుండా శ్రమిస్తూ సమర్ధ ప్రణాళికలు, విన్నూత్న విధానాలతో ముందుకు సాగుతున్నారు. గత ప్రభుత్వ ఆర్థిక అరాచకాన్ని సరిదిద్ది 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీ వీ ఏ రూ 17,12,800 కోట్లు- జీఎస్టీపీ రూ 18,65,704 కోట్లు-మొత్తంగా 17.11 శాతం వ ృద్ధి సాధించాలని లక్ష్యంగా నిర్ధేశించుకొని సియం చంద్రబాబు కాలంతో పోటీ పడుతున్నారు.

డీఏల మంజూరు ఇంకెప్పుడో!?

గాడిలో పడిన రాష్ట్ర అభివ ృద్ధి

ఆధునికతను అందిపుచ్చుకొని అదుతే వ్యూహంతో రెండంకెల వ ృద్ధిరేటు సాధించి నవ్యాంధ్రను ప్రగతిపథం బాటపట్టించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నమోదైన గణాంకాలను పరిశీలిస్తే రాష్ట్రం రెండు అంకెల వ ృద్ధి రేటుతో సవారీ చేస్తుంది అనడానికి ప్రస్తుత ఆర్థిక వ ృద్ధి గణాంకాలే ఉదాహరణ. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు వంటి పలు రంగాల్లో మెరుగైన ఫలితాలతో రాష్ట్ర అభివ ృద్ధి గాడిలో పడింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వ ృద్ధి గణాంకాలను ఒక సారి పరిశీలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం ప్రస్తుత ధరల్లో రాష్ట్ర జీఎస్టీపీ మొత్తంగా 11.28 శాతం వ ృద్ధి నమోదు అయినట్లు సమాచారం. రూ.4,00,377 కోట్ల విలువైన జీఎస్టీపీ నమోదు కాగా, అదే సమయానికి భారతదేశ జీడీపీ 8.7 శాతం మాత్రమే.సుస్థిర అభివ ృద్ధి లక్ష్యాల సాధన కోసం సియం చంద్రబాబు సమర్ధ నాయకత్వంలో ఏపీలో అమలుచేస్తున్న పాలసీలు ,విధానాలు రాష్ట్రాభివ ృద్ధికి దోహద పడుతున్నాయి.

కొమరం భీమ్ ఓ ద ృశ్యకావ్యం

అన్ని రంగాల్లో ముందంజ

వ్యవసాయ రంగంలో 11.43 శాతం, హార్టీకల్చర్ 4.35 శాతం, ఫిషింగ్, ఆక్వాకల్చర్ రంగాల్లో 26.27 శాతం, లైవ్ స్టాక్ 4.18 శాతం వ ృద్ధి రేటు సాధించింది రాష్ట్రం. వరి 3.64 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగి 24 శాతం వ ృద్ధి సాధించింది. 21.55 లక్షల వాణిజ్య వాహనాల రిజిస్ట్రేషన్ జరిగినట్లు సమాచారం. జల రవాణా ద్వారా 52.50 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ జరిగింది. ఈ త్రైమాసికంలోనే 14.98 లక్షల మంది విమానాల్లో ప్రయాణించినట్లు రియల్ ఎస్టేట్ రంగంలో రూ.32,951 కోట్లతో 14.31 శాతం పెరుగుదల నమోదు అయినట్లు సమాచారం.ప్రస్తుత ధరల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరం జీఎస్డీపీ రూ.7,58,270 కోట్లు. వ్యవసాయరంగంలో 10.26 శాతం వ ృద్ధి నమోదైంది. పరిశ్రమల రంగంలో 12.05 శాతం, సేవల రంగంలో 11 శాతం వ ృద్ధి నమోదైంది. మొత్తం లక్ష్యంలో తొలి రెండు త్రైమాసికాలు కలిపి 41 శాతం జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకోగా రానున్న రెండు త్రైమాసికాలు కలిపి జీఎస్డీపీ రూ.11,07,434 కోట్ల సాధనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతోంది.

వెండి తెరపై తొలి దళిత కథానాయిక పి.కె. రోజి

రెండంకెల వ ృద్ధి బాటలో ఏపీ

గత జగన్ ప్రభుత్వం ఆర్థిక అరాచకంతో వ ృద్ధి రేటు ఆరు శాతానికి పడిపోయింది. ఐదేళ్లలో రూ.ఏడు లక్షల కోట్ల విలువైన రాష్ట్ర స్థూల ఉత్పత్తిని (జీఎస్డీపీ) కోల్పోయి సుమారు రూ.76,195 వేల కోట్ల ఆదాయం తగ్గిపోయింది. నేడు ఆంధ్రప్రదేశ్ రెండు అంకెల వ ృద్ధి రేటు సాధించడం మంచి పాలనకు, సమర్ధ ఆర్థిక విధానాలకు లభించిన ఫలితం. పరిశ్రమలు, వ్యవసాయం, సేవల రంగం, మూడు విభాగాలు వేగంగా ముందుకు సాగినప్పుడు మాత్రమే రాష్ట్రం ఇంతటి వ ృద్ధి సాధ్యం అవుతుంది. గత ప్రభుత్వ అస్థిర ఆర్థిక విధానాల వల్ల ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నం అయింది. కూటమి ప్రభుత్వం తీసుకొన్న సంస్కరణలు, పాలసీలు ఆంధ్రప్రదేశ్ రెండంకెల వ ృద్ధి రేటుతో దేశ ఆర్థిక పటంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా నిలిచింది. సమర్థ పాలన, పెట్టుబడుల సాధన, వ్యవసాయ బలోపేతం కలిసి రాష్ట్రాన్ని డబుల్ డిజిట్ గ్రోత్‌కు చేర్చాయి.

### అసలు సిసలు ఆర్థిక విప్లవం

ప్రభుత్వ దూరద ృష్టి తో సాధించిన ఆర్థిక విప్లవం అని చెప్పాలి. రెండు అంకెల వ ృద్ధి రేటు సాధించడం కొద్దీ రాష్ట్రాలకే సాధ్యం అవుతుంది. రెండు అంకెల వ ృద్ధి రేటు కేవలం గణాంకం కాదు, రాష్ట్ర ఆర్థిక శక్తికి, సమర్థ పాలనకు, పెట్టుబడుల సాధన, ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు నమ్మకమైన సంకేతం. రాష్ట్ర అభివ ృద్ధి, సంక్షేమ పాలనకు ప్రాధాన్యత ఇచ్చి ధ్వంసం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టి ఏడాదిన్నరలో ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించారు సియం చంద్రబాబు. రెండో త్రైమాసికం ప్రస్తుత ధరల్లో రాష్ట్ర జీఎస్టీపీ మొత్తంగా 11.28 శాతం వ ృద్ధి సాధించడం గర్వించదగ్గ విషయం. సమర్థ నాయకత్వం కింద. ముక్కోణపు వ్యూహంతో ఏపీ ముందుకు అడుగు వేస్తోంది. ఆంధ్రప్రదేశ్ అదుతేంధ్రప్రదేశ్‌గా, స్వరా?ంధ్రగా తనని తాను ఆవిష్కరించుకునే తరుణం రాబోతుంది.

# ప్రైవేటు పరిశోధనకు సర్కారీ దన్ను



క ృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్లు, సింథటిక్ బయాలజీ వంటి అధునాతన సాంకేతికతలే 21వ శతాబ్దిలో అభివ ృద్ధికి చోదక శక్తులు. వీటిలో రాణించాలంటే ఆర్‌అండ్‌డీకి పెద్దపీట వేయాలి. ముఖ్యంగా స ృజనశీలురను నియమించి, వారికి భారీగా నిధులూ, వసతులను కేటాయించాలి. రెండో ప్రపంచ యుద్ధం నుంచి అమెరికా ఇలాగే పనిచేసి అగ్రరాజ్యంగా ఎదిగింది. చైనా సైతం అదే బాట పట్టి నేడు అమెరికాకు పోటీ ఇస్తోంది. ఇండియా ఇప్పుడిప్పుడే ఆ దిశగా అడుగులు వేస్తోంది. చైనా 2008లో 'సహస్ర ప్రతిభల ఆకర్షక పథకం' ద్వారా విదేశాల నుంచి సుమారు ఏడు వేల మంది తన శాస్త్రవేత్తలు, వ్యవస్థాపకులను స్వదేశానికి రప్పించింది. 2011లో సహస్ర యువ ప్రతిభావంతుల ఆకర్షక కార్యక్రమంతో విదేశీ స ృజనశీలురనూ రప్పించుకోగలిగింది. కానీ- ఇదంతా అమెరికా, ఐరోపా దేశాల పరిశోధనా ఫలాలను కొల్లగొట్టడానికీ, మేధా హక్కుల చౌర్యానికీ డ్రాగన్ పన్నిన పన్నాగమని పాశ్చాత్య నిఘా సంస్థలు పసిగట్టాయి. దాంతో డ్రాగన్ ఆ పథకాల గురించి మాట్లాడటం మానేసి, 2023లో 'క్విమింగ్(జ్ఞాన సముపార్జన)' వంటి కార్యక్రమాలు చేపట్టింది. స ృజనశీలురకు భారీగా నగదు, గ ృహవసతి, వారి జీవిత భాగస్వాములకు ఉద్యోగాలు, పిల్లలకు చదువు వంటి సదుపాయాలను అందిస్తోంది. మరోవైపు, అమెరికాలో ట్రంప్ సర్కారు హెచ్-1బీ, గ్రీన్‌కార్డ్ పథకాలకు కోతపెట్టడాన్ని కూడా చైనా తనకు అనువుగా మలచుకుంటోంది. విదేశీ నిపుణులకు కె-వీసా పథకంతో ముందుకొచ్చింది. ఈ కార్యక్రమాల వల్ల నేడు ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, 5జీ, 6జీ, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో డ్రాగన్ అమెరికాను సవాలు చేస్తోంది.

లక్ష కోట్లతో ప్రత్యేక నిధి

జిన్‌పింగ్ సర్కారు తమ యూనివర్సిటీలు, పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని ఏర్పరచింది. ప్రతిభావంతులకు సౌకర్యాలు సమకూర్చి గొప్ప ఫలితాలు సాధిస్తోంది. ట్రంప్ ప్రభుత్వం మాత్రం హార్వర్డ్ వంటి విఖ్యాత విశ్వవిద్యాలయాలు, జాతీయ క్యాన్సర్ పరిశోధన సంస్థ, ఆరోగ్య సంస్థ, సైన్స్ ఫౌండేషన్‌లకు నిధులు తెగ్గోసేసింది. 'నాసా'కూ నిధులు తగ్గించేసింది! సైన్స్, టెక్నాలజీ రంగాల్లో దాదాపు అయిదు వేల రీసెర్చ్ గ్రాంట్లను రద్దు చేసింది. దీంతో ఆర్‌అండ్‌డీని ప్రైవేటు పరం చేయడమే ట్రంప్ ఉద్దేశమా అనే ప్రశ్న తలెత్తింది. అయితే, ఇక్కడ ట్రంప్ సర్కారు ప్రకటించిన 'స్టార్ గేట్' పథకాన్ని ప్రస్తావించాలి. దాని కింద ఓపెన్ ఏఐ, ఒరాకిల్, సాఫ్ట్ బ్యాంక్ వంటి ప్రైవేటు సంస్థలు ఏఐ రంగంలో 50వేల కోట్ల డాలర్ల పెట్టుబడి పెడతాయి. భారత్ కూడా ఆర్‌అండ్‌డీలో ప్రైవేటుకు పెద్దపీట వేయదలచింది. ఆ క్రమంలోనే కేంద్రం- ప్రస్తుత బడ్జెట్‌లో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో పరిశోధన-అభివ ృద్ధి, నవీకరణ నిధి(ఆర్‌డీఐ)ని ప్రకటించింది. ఈ నిధులను ఆరేళ్లలో ఖర్చుపెడతారు. తొలి విడతగా రూ.20వేల కోట్లను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే విడుదల చేస్తారు. ఏఐ, రోబోటిక్స్, బయోటెక్నాలజీ (డీప్‌టెక్) రంగాల్లో ప్రైవేటు పరిశోధన ప్రాజెక్టుల కోసం ఆర్‌డీఐ నిధి నుంచి స్వల్ప వడ్డీపై దీర్ఘకాలిక రుణాలిస్తారు. ఇందుకోసం 'ఫండ్ ఆఫ్ ఫండ్స్'ను ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే అణు, అంతరిక్ష రంగాల్లో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించిన కేంద్రం- డీప్‌టెక్, క్వాంటమ్ కంప్యూటింగ్, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, హరిత ఇంధనాలు, జాతీయ భద్రతతో ముడిపడిన రక్షణ సాంకేతికతల్లోనూ ప్రైవేటు పరిశోధనలకు ఊతమిస్తుంది.

జంకును పోగొట్టేందుకే...

అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌లో అంతరాగేమైన స్పెషల్ పర్పస్ ఫండ్(ఎస్‌పీఎఫ్)... లక్ష కోట్ల ఆర్‌డీఐకు నిర్వహణదారుగా ఉంటుంది. ఈ ఎస్‌పీఎఫ్ నుంచి ద్వితీయస్థాయి నిర్వహణ సంస్థలకు మూలధనం లభిస్తుంది. వీటిలో బ్యాంకింగేతర ఫైనాన్స్ సంస్థలు, ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులు(ఏఐఎఫ్), అభివ ృద్ధి ఫైనాన్స్ సంస్థలు(డీఎఫ్ఐ) ఉంటాయి. ఆర్‌డీఐ పథకాన్ని అమలుచేసే బాధ్యతను కేంద్ర సైన్స్, టెక్నాలజీ శాఖ స్వీకరించినప్పటికీ- ఏయే కంపెనీలు, స్టార్టప్‌లకు నిధులివ్వాలనేది ఎంపిక చేయదు. మార్కెట్లో విజయం సాధించగల కంపెనీలను ఎంపికచేసే బాధ్యతను ద్వితీయ స్థాయి మేనేజింగ్ సంస్థలకు అప్పగిస్తుంది. ఇజ్రాయెల్‌లో యోజ్మా కార్యక్రమం, దక్షిణ కొరియాలో టెక్నాలజీ ఫండ్‌లు ఇదే మార్గాన్ని అనుసరించాయి. అమెరికా రక్షణ శాఖ, నాసా ఇచ్చిన నిధులూ ప్రోత్సాహకాల వల్లే సిలికాన్ వ్యాలీలో స్టార్టప్‌లు వరుస విజయాలు సాధించాయి. అలాగని ఆర్‌అండ్‌డీ ఎల్లవేళలా ఆశించిన ఫలితాలనే ఇవ్వకపోవచ్చు. కాబట్టి, దీనిపై భారీ పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేటు సంస్థలు వెనకాడతాయి. ఈ జంకును పోగొట్టడానికి ప్రభుత్వమే నిధులిచ్చి ప్రైవేటు నవకల్పనలను ప్రోత్సహించాలన్నది ఆర్‌డీఐ పథకం ఉద్దేశం. 2047కల్లా నవీకరణ ద్వారా వికసిత భారత్ సాధనకు ఆర్‌డీఐ పథకం తోడ్పడగలదని ప్రభుత్వం ఆశిస్తోంది. ట్రంప్ నిర?యాలతో హెచ్-1బీ, గ్రీన్‌కార్డుల భవిష్యత్తు ప్రశ్నార్థకం కావడంతో భారతీయ ప్రతిభావంతులు ఇక పెద్దసంఖ్యలో అమెరికాకు వెళ్లలేకపోవచ్చు.

# మంచిర్యాల జిల్లా తాండూరులో సిపిఎం రాస్తారోకో...

### ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి...

### కొత్త బిల్లుతో గ్రామీణ భారతానికి ప్రమాదం...




మంచిర్యాల.**ఆకాంక్ష డిసెంబర్ 22 :** మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలోని ఐబి వద్ద సిపిఎం పార్టీ తాండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే దిశగా కొత్త బిల్లును తీసుకువస్తోందని, ఇది గ్రామీణ భారతాన్ని ఆకలికి నెట్టే కుట్రగా మారుతుందని సిపిఎం నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం తాండూరు మండల కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ, 1948లో ఆర్ఎస్ఎస్ నేత నాథురామ్ గాడ్సే మహాత్మా గాంధీని హత్య చేశాడని గుర్తు చేశారు. ఇప్పుడు పార్లమెంట్లో మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రలో చీకటి రోజుగా అభివరి?ంచారు. 2005లో అమలులోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో "వికాసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ)" పేరుతో కొత్త బిల్లును మూజువాని ఓటుతో ఆమోదింపజేశారని ఆరోపించారు. వికాసిత్ భారత్ 2047 లక్ష్యాల పేరిట తీసుకొస్తున్న ఈ కొత్త చట్టం వెనుక మోడీ ప్రభుత్వ రాజకీయ ఎజెండా స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ద్వారా పడిపోతున్న పని దినాల మధ్య కూడా కొంతమేర ఉపాధి లభించిందని, వ్యవసాయ పనులు, కూలీల వేతనాలపై సానుకూల ప్రభావం పడిందన్నారు. పేదలకు బేరమాడే శక్తి రావడమే కాకుండా, ఉపాధి ఒక హక్కుగా మారిందని, మహిళలకు పురుషులతో సమానంగా కూలి పొందే అవకాశం కలిగిందని వివరించారు. కోవిడ్ సమయంలో పట్టణాల నుంచి గ్రామాలకు తిరిగివచ్చిన కోట్లాది మంది కార్మికులకు ఉపాధి హామీ పథకం కొంతైనా ఆదారంగా నిలిచిందన్నారు. గ్రామీణ శ్రామిక వర్గానికి ఒకే చోట కొన్ని రోజులైనా పని లభించడం ద్వారా ఐక్యత, క్రమశిక్షణ పెరిగిందన్నారు. అయితే కొత్త బిల్లులోని షెడ్యూల్లోని 9వ పాయింట్లోనే అసలు లక్ష్యాలు బయట పడుతున్నాయని విమర్శించారు. సంవత్సరానికి ప్రతి వయోజనుడికి ప్రస్తుతం ఉన్న 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని చెప్పినా, వ్యవసాయ సీజన్లో 60 రోజుల పాటు ఉపాధి పనులను నిషేధించడం రైతు కూలీలకు నష్టం కలిగిస్తుందన్నారు. ఉపాధి ఖర్చులో కేంద్రం వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించి, రాష్ట్రాల వాటాను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచడం ద్వారా రాష్ట్రాలపై భారం మోపుతున్నారని ఆరోపించారు. పూర్తి డిజిటల్ పరిజ్ఞానాన్ని అమలు చేస్తామన్న పేరుతో పేదలను వ్యవస్థ నుంచి బయటకు నెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు.మొత్తం 8 అధ్యాయాలు, 37 సెక్షన్లు, సబ్ సెక్షన్లు, రెండు షెడ్యూళ్లలోని అంశాలను విశ్లేషిస్తే ఈ చట్టం పేదలను మరింత పేదరికంలోకి నెట్టే విధానాలే ఉన్నాయని సిపిఎం నేతలు పేర్కొన్నారు. 2005 చట్టం ప్రతి గ్రామీణ వయోజనుడికి ఏడాదికి వంద రోజుల ఉపాధిని హక్కుగా కల్పించిందని, పని అడిగిన ప్రతి ఒక్కరికీ బడ్జెట్ పరిమితులు లేకుండా పని ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రానిదేనని గుర్తు చేశారు. ఈ చట్టం దేశంలోనే బడ్జెట్ షరతులు లేని ఏకైక చట్టమని తెలిపారు.పని అడిగిన 15 రోజుల్లో పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాల్సిన నిబంధన, రైతుల పొలాలకు రహదారులు, చెరువుల పూడికతీత, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల అభివృద్ధి, ఇండ్ల నిర్మాణం వంటి పనులకు ప్రాధాన్యతలు ఉండటం ఈ చట్ట ప్రత్యేకతలని వివరించారు. ప్రస్తుతం తీసుకొస్తున్న కొత్త చట్టం, ఉన్న చట్టానికి మించినదిగా లేకపోతే దానిని అభివృద్ధిగా ఎలా పరిగణించగలమని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు డిమాండ్లు ప్రకటించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని, గతంలో ఉన్న చట్టాలన్నింటిని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వేల్పుల శంకర్, బొల్లం రాజేశం, పెరుగు, ఒంబ్రీ రేవా, దుర్గం లీల, దుర్గం కవిత, కోట కుసుమ, డి. లలితతో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మెల్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు...



మంచిర్యాల.**ఆకాంక్ష డిసెంబర్ 22 :** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి సింగరేణి కాలరీస్ కంపెనీ జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష? హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరించబడగా, విద్యార్థుల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఫాదర్ పయసు, ఫాదర్ సాఫిన్, ఫాదర్ జిజో, కార్మెల్ పాఠశాల డైరెక్టర్ జే.వీ.ఆర్. రెక్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆస్వాదించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రిస్మస్ సందేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదే రోజు జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న మ్యాథమెటిక్స్ డేను కూడా పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష? పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణితం అంటేనే జీవితం అని, జీవితంలోని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని పరిష్కారం లేని సమస్య ఏదీ లేదని విద్యార్థులకు హితబోధ చేశారు. కష్టపడి చదువుతూ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ మాట్లాడుతూ, చదువుతో పాటు సాంస్కృతిక విలువలను అలవర్చుకోవడం ద్వారా సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వేడుకలు సంతోషకర వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

## మందమర్రి పట్టణంలో కాకా వెంకటస్వామి 11వ వర్ధంతి వేడుకలు...



మంచిర్యాల.**ఆకాంక్ష డిసెంబర్ 22 :** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో కాకా వెంకటస్వామి 11వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సింగరేణి హైస్కూల్ గ్రౌండ్లోని మనోవికాస్ స్కూల్లో విద్యార్థుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ కాకా వెంకటస్వామి పేదల మనిషిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం అనేక పోరాటాలు చేసి హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో దాదాపు 75 వేల గుడిసెలు వేయించిన ఘనత ఆయనదేనని తెలిపారు.సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి బంద్ చేసే పరిస్థితులు ఎదుర్కొన్న సమయంలో కాకా వెంకటస్వామి సుమారు 450 కోట్ల రూపాయల అప్పు ఇప్పించి సంస్థను కాపాడిన గొప్ప నాయకుడని గుర్తు చేశారు. నేడు సింగరేణి కార్మికులు పెన్షన్ పొందుతున్నారంటే దానికి ప్రధాన కారణం కాకా వెంకటస్వామేనని అన్నారు. అలాగే గోదావరి జలాలను ప్రజలకు అందించే విషయంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారని వివరించారు. కాకా చేసిన సేవలు ఎన్నో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆకారం రమేష్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి సుకూర్, మంకు రమేష్, ఎర్ర రాజు, మంద తిరుమల్, ఎండి ఇసాక్, యువజన కాంగ్రెస్ నాయకులు మహంతు అర్జున్, మాయ తిరుపతి, నీరటి వెంకటేష్, వడ్లూరి సునీల్ కుమార్, సట్ల సంతోష్ గౌడ్, ముడారపు శేఖర్, దుర్గం ప్రభాకర్, రాకం సంతోష్, తుంగ పిండి రాజేష్, విజయ్, సోతుకు రాజయ్య, చిప్పకుర్తి శశిధర్, కొలిపాక సదానందం, సామ్యూల్, సురేందర్, మెంద భాస్కర్, లక్ష్మణ్, రాజేష్, రేగుల శ్రీనివాస్, వెంకటాద్రి రమేష్, శ్రీధర్, సూరజ్, వెంకటేష్, రాము పాల్గొన్నారు.

## ముస్త్యాల సర్పంచ్‌గా సుంకరి మహేందర్ ప్రమాణ స్వీకారం...



రామగిరి. **ఆకాంక్ష డిసెంబర్ 22 :** మంథని నియోజకవర్గంలోని ముస్త్యాల గ్రామంలో నూతన సర్పంచ్‌గా బీఆర్ఎస్ నాయకులు సుంకరి మహేందర్ సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుంకరి మహేందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి,మౌలిక సదుపాయాల మెరుగుదల,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజల సహకారం అవసరమని ఆయన కోరారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు,పాలకవర్గ సభ్యులు సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రమాణ స్వీకారం...



కొమురవెల్లి. **ఆకాంక్ష డిసెంబర్ 22 :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం తప్పస్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా పుట్ట కనకరాజు, ఉపసర్పంచ్‌గా ములుగు నరసింహులు, గ్రామంలోని వార్డ్ మెంబర్లు ప్రమాణం చేశారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడమే తమ ప్రధాన కర్తవ్యమని నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. తప్పస్‌పల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లకు అభినందనలు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీకి గ్రామస్థాయిలో మరింత బలం చేకూరిందని, ప్రజల విశ్వాసంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

## మరి ముస్తాల గ్రామ సర్పంచ్‌గా జంగని రవి ప్రమాణ స్వీకారం...



కొమురవెల్లి.**ఆకాంక్ష డిసెంబర్ 22 :** కొమురవెల్లి మండలంలోని మరి ముస్తాల గ్రామంలో నూతన సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగని రవి సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. పంచాయతీ పాలనలో కొత్త అధ్యాయానికి ఇది నాంది పలికిన సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ జంగని రవి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.మరి ముస్తాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమని జంగని రవి కోరారు. సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు, పాలకవర్గ సభ్యులు నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి దిశగా నూతన పాలకవర్గం తీసుకునే నిర?యాలకు పూర్తి మద్దతు అందిస్తామని వారు తెలిపారు.

## రామ్‌సాగర్ గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్‌గా అక్కనపల్లి రాజలక్ష్మి ప్రమాణ స్వీకారం...



కొమురవెల్లి. **ఆకాంక్ష డిసెంబర్ 22 :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రామ్‌సాగర్ గ్రామ పంచాయతీలో నూతన పాలకవర్గం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్‌గా ఎన్నికైన అక్కనపల్లి రాజలక్ష్మి, ఉపసర్పంచ్‌గా ఏసి రెడ్డి మల్లారెడ్డి, అలాగే ఎన్నికైన వార్డ్ సభ్యులు ఈరోజు విధి విధానాల ప్రకారం ప్రమాణం చేశారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన తమ ప్రధాన లక్ష్యమని నూతన సర్పంచ్ అక్కనపల్లి రాజలక్ష్మి ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ ఏసి రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్‌తో కలిసి సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా పనిచేస్తామని, అందరి సహకారంతో రామ్‌సాగర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని నూతన పాలకవర్గం హామీ ఇచ్చింది.

## నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వైరల్ లోడ్ పరీక్షలు...

### 144 మంది రోగుల నుంచి రక్త నమూనాల సేకరణ...



నాగర్ కర్నూల్. **ఆకాంక్ష డిసెంబర్ 22 :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో సోమవారం ప్రత్యేకంగా నిర్వహించిన శిబిరంలో వైరల్ లోడ్ పరీక్షల కోసం 144 మంది రోగుల నుంచి రక్త నమూనాలను సేకరించినట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపరిడెంట్ డాక్టర్ వి. శేఖర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన రోగులు ఈ శిబిరానికి హాజరయ్యారని ఆయన వివరించారు.ప్రతి రోగికి సంవత్సరానికి ఒకసారి తప్పని సరిగా వైరల్ లోడ్, సీడీ%--%4 కౌంట్ రక్త పరీక్షలు నిర్వహిస్తామని, ఈ పరీక్షల ద్వారా రోగుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుందని డాక్టర్ శేఖర్ తెలిపారు. వచ్చిన రిపోర్టుల ఆధారంగా చికిత్సలో అవసరమైన మార్పులు చేసి, మెరుగైన మందులు అందించేందుకు ఈ పరీక్షలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రత్యేక శిబిరంలో కౌన్సిలర్లు ఏ. శివశంకర్, ఆర్. గుర్నాథ్ గౌడ్, జి. శివకుమార్‌తో పాటు ఏఆర్‌టి సిబ్బంది, ఎంఆర్‌డీఎస్ సిబ్బంది, విహాన్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఇలాంటి పరీక్షా శిబిరాలు నిరంతరం నిర్వహించడం ద్వారా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అధికారులు తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు....

### విద్యార్థులలో దృష్టిలోపాలు గుర్తించాలి....

### జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. రవికుమార్....





నాగర్ కర్నూల్. **ఆకాంక్ష డిసెంబర్ 22 :** నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ బడులలో చదువుతున్న 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వారిలో గుర్తించిన దృష్టి సమస్యలకు ఉచితంగా కళ్లద్దాలు ఇవ్వడం, సమస్యలకు చికిత్స అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్ రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ వైద్యులను నేత్రాధికారులను ఆదేశించారు. సోమవారం నాడు నాగర్ కర్నూల్ మండలంలోని ఉయ్యాలవాడ మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల లో విద్యార్థినిలకు కంటి పరీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నాగర్ కర్నూల్ జిల్లాలోని 332 ఉన్నత పాఠశాలలో మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న 53,504 మంది విద్యార్థుల అందరికీ ఫిబ్రవరి 2026 లోపు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్టు డి.ఎం. హెచ్.ఓ గారు తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎం.హెచ్.ఓ మాట్లాడుతూ "సర్వేంద్రియానం నయనం ప్రధానం కావున విద్యార్థులలో దృష్టి లోపాలు ఉంటే చదువులో వెనుకబడే అవకాశం ఉన్నందున, పాఠశాలలో కంటి శిబిరం నిర్వహిస్తున్నప్పుడు విద్యార్థులు తమ కంటి సమస్యలను వైద్య అధికారి దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్ ఏ ఎక్కువగా ఉండే పాలకూర, మునగాకు, కరివేపాకు ఇలాంటి ఆకుకూరలు, క్యారెట్ తదితర కూరగాయలు మరియు పండ్లు, తీసుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు ఆటలాడుకునే టప్పుడు జాగ్రత్తగా ఉండాలని పదునైన వస్తువులు కంటికి తగలకుండా చూసుకోవాలని కంటిలో ఏదైనా పడినప్పుడు నలపకుండా వెంటనే వైద్య సహాయం పొందాలని తెలియజేశారు. దృష్టి లోపాలు గుర్తించిన విద్యార్థులకు మార్చి నెలలోఉచితంగా కంటిఅద్దాలను సరఫరా చేస్తామని డి.ఎం.హెచ్.ఓ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవనీత, ఆర్.బి.ఎస్.కె వైద్యులు డాక్టర్ అభిషేక్,డాక్టర్ మహతి, నేత్రాధికారులు వెంకటస్వామి, కొత్ర బాలాజీ, బావండ్ల వెంకటేష్, ఫార్మసీ అధికారి వినోద్, ఏ.ఎన్.ఎం సౌమ్య, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక విద్యార్థినీలు...



గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** అంతర్గం మండల,పరిధి పొట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థినీలు కే. సిరి, టీ.అశ్విని,ఎస్.రత్నశ్రీ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సంగీత తెలిపారు. ఈ నెల డిసెంబర్ 24 నుండి 26 వరకు మనోహరాబాద్ మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సంగీత, ఫీజికల్ డైరెక్టర్ ఆర్.తిరుపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాంచందర్,కే. తిరుపతి,శ్రీధర్, లక్ష్మయ్య,శంకర్,జ్యోతివని, సునీత,బాలయ్య, తల్లితండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రమాణ స్వీకారం...



కొమురవెల్లి. **ఆకాంక్ష డిసెంబర్ 22 :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని కిష్టంపేట గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నుండి అధికారికంగా ఎన్నికైన నూతన సర్పంచ్ పంజాల జ్యోతి%--%మల్లేశం, ఉప సర్పంచ్‌లుగా శ్రీలతలు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముందుగా నూతన సర్పంచ్ పంజాల జ్యోతి%--%మల్లేశం గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరవేస్తానని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపర్చడమే ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.ఉప సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ సర్పంచ్‌కు పూర్తి సహకారం అందిస్తూ గ్రామ పాలనను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. మహిళల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గం వార్డు సభ్యుల వివరాలు ప్రకటించగా, వార్డు నెంబర్ల వారీగా సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ హామీల అమలుకు గ్రామ స్థాయిలో బలమైన నాయకత్వం అందుబాటులోకి వచ్చిందని వారు అభిప్రాయపడ్డారు.ప్రమాణ స్వీకార అనంతరం గ్రామ ప్రజలు నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంచుకున్నారు. కిష్టంపేట గ్రామం అభివృద్ధి దిశగా ముందడుగు పడిందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆకాంక్ష TGTEL/25/A1964



## సర్పంచ్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి...





నాగర్ కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 22 :** నాగర్ కర్నూల్ మండలంలోని శ్రీపురం, తుడుకుర్తి, గుడిపల్లి గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.శ్రీపురం గ్రామంలో సర్పంచ్‌గా నరసింహ గీత రెడ్డి, తుడుకుర్తి గ్రామంలో లక్ష్మి కరా?కర్ రెడ్డి, గుడిపల్లి గ్రామంలో అశోక్ రెడ్డి సర్పంచ్‌లుగా ప్రమాణ స్వీకారం చేయగా, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు కూడా పాలకవర్గంగా బాధ్యతలు స్వీకరించారు. ఆయా గ్రామాల ప్రజలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల విశ్వాసంతో గెలుపొందిన గ్రామ పంచాయతీల ప్రతినిధులు ప్రజా ప్రభుత్వంలో గ్రామాల సమగ్ర అభివ ృద్ధి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, విద్య, ఆరోగ్యం, తాగునీటి సదుపాయాలు, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక ద ృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పాలన అందించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యతని స్పష్టం చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డిని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్లపై కేజీవీల్ వాహనాలకు నిషేధం...

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై దీకొండ రమేష్ హెచ్చరిక...




ఓదెల, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఎస్సై దీకొండ రమేష్ హెచ్చరించారు.ముఖ్యంగా మెయిన్ రోడ్లపై కేజీవీల్ వాహనాల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.కేజీవీల్ వాహనాల కారణంగా ప్రమాదాల ముప్పు అధికంగా ఉంటుందని, ఇతర వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని ఎస్సై పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రధాన రహదారులపైకి ఇలాంటి వాహనాలను తీసుకురావడం వెంటనే మానుకోవాలని ప్రజలకు సూచించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటార్ వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు, అవసరమైతే వాహనాలను స్వాధీనం చేసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను కేజీవీల్ వాహనాలతో మెయిన్ రోడ్లపైకి పంపవద్దని సూచించిన ఎస్సై, రానున్న రోజుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రమాద రహిత రవాణాకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## మెదక్ జిల్లా నాగ్సాన్పల్లిలో నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం...





మెదక్,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామానికి చెందిన నూతన సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దండం సుశీల%--%దుర్గేష్, ఉప సర్పంచ్‌గా మహమ్మద్ సిరాజ్, వార్డ్ మెంబర్లు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నతాధికారుల సమావేశంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందరరేగా సర్పంచ్ దండం సుశీల%--%దుర్గేష్ మాట్లాడుతూ నాగ్సాన్పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, పారదర్శక పాలనతో పాటు సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందరరేగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డ్ మెంబర్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా సాగింది.

## మంచిర్యాల జిల్లా దేవాపూర్ సిమెంట్ కార్మికులకు ఒక్కరోజు వేతనం చెల్లించాలి...



మంచిర్యాల.**ఆకాంక్ష డిసెంబర్ 22 :** మంచిర్యాల జిల్లా దేవాపూర్ సిమెంట్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు సర్పంచ్, వార్డు మెంబర్ రెండో విడత ఎన్నికల రోజున వేతనంతో కూడిన సెలవు దినాన్ని అమలు చేయాల్సి ఉండగా యాజమాన్యం ఆ నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించడంపై బహుజన్ సమాజ్ పార్టీ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఎన్నికల రోజున కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించకపోవడం కార్మిక హక్కుల ఉల్లంఘనగా భావిస్తున్నట్లు బీఎస్పీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తెలిపారు.ఈ అంశంపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు, అలాగే జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల రోజున పనిచేసిన కార్మికులకు ఒక రోజు వేతనాన్ని అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.యాజమాన్యం తమ వైఖరిని మార్చుకోకపోతే దేవాపూర్ సిమెంట్ కార్మికులతో కలిసి బహుజన్ సమాజ్ పార్టీ ఉద్యమానికి సిద్ధమవుతుందని ముల్కల్ల రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. కార్మికుల ఓటు హక్కును హరించేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, సామాజిక నాయకులు పెరుగు రవీందర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు పార్టీ ఎప్పుడూ ముందుంటుందని నాయకులు స్పష్టం చేశారు.

## ఘనంగా పివి.రావు 20వ వర్ధంతి...



గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** మాలల కోసం జీవితాంతం అవిశ్రాంత పోరాటం చేసిన మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి.రావు 20వ వర్ధంతి సోమవారం పురస్కరించుకొని మాల సంఘం గోదావరిఖని కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత కడమండ శ్రీహరి అధ్యక్షత వహించారు.స్వర్గీయ పీవీ రావు చిత్రపటానికి రామగుండం నియోజకవర్గ మాల సంఘం అధ్యక్షులు మాలెం మధు, అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత గడ్డం నారాయణ చిత్రపటానికి పూలమాలను సమర్పించారు. పివి రావు యొక్క త్యాగ నిరతిపై బొమ్మక వెంకటేశ్వర్లు పాడిన పాట అందరిని ఆకట్టుకుంది. పివి రావు పోరాటంలో సమకాలీకులైన గడ్డం నారాయణ వారి సేవలను స్మరిస్తూ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరిగిన ఎస్సీ ఉపకులాల వర్గీకరణను పివి.రావు సూర్తితో ప్రేరణతో ముందుకు సాగి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడి సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన పరిషత్ ప్రధాన కార్యదర్శి జూపాక పోచం,జనరల్ సెక్రెటరీ మర్రి ఐలయ్య పిట్టల వెంకటి,నంది నరేష్,నంది నాగేశ్వరరావు, నూకల మొండి,డాక్టర్.బడికల రవీందర్ అందుగుల లింగయ్య, కే.పి కుమార్,బక్కి కిషన్,కంటే పెద్దులు,దాసరి వెంకటేశ్వర్లు, దాసరి రమేష్,నీరటి శ్రీనివాస్, రియాజ్ అహ్మద్,దాసరి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కబడ్డీ పోటీల్లో పోత్కపల్లి విద్యార్థుల ప్రభంజనం...






ఓదెల,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** పెద్దపల్లి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల పెద్దపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్ కబడ్డీ ఎలక్షన్ కం ట్రయల్స్‌లో పోత్కపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు తమ క్రీడా ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఉత్సాహభరితమైన ఆటతీరుతో పోటీల్లో పాల్గొని ప్రేక్షకులు, క్రీడాభిమానుల ప్రశంసలు అందుకున్నారు.ఈ పోటీల్లో పోత్కపల్లి గ్రామానికి చెందిన శ్రీవల్లి అసాధారణ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఆమె త్వరలో కరీంనగర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొననుంది. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన క్రీడాకారిణిగా జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తన సత్తా చాటుతూ ముందుకు సాగుతోంది.గత ఏడాది వికారాబాద్‌లో జరిగిన సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో, అలాగే ఈ ఏడాది నిజామాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో శ్రీవల్లి పాల్గొని మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇప్పటివరకు మూడు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం ఆమె పట్టుదల, క ృషి, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తోంది. నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యాల వైపు దూసుకెళ్తున్న ఆమె ప్రయాణం అనేకమందికి సూర్తిగా మారుతోంది.గ్రామీణ ప్రాంతానికి చెందిన క్రీడాకారిణిగా పెద్ద వేదికలపై ప్రతిభ చూపుతూ పోత్కపల్లి గ్రామానికి గర్వకారణంగా నిలుస్తున్న శ్రీవల్లి విజయం గ్రామంలో ఆనందోత్సాహాలను నింపింది. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు క్రీడాభిమానులు ఆమెను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులు భద్రయ్య, ఎన్. శ్రీనివాస్, రామక ృష?, అమృత కిషోర్, జి. రవి, జి. రఘుపతి, ఇ. శ్రీనివాస్, వి. హరిక ృష?, షబానా బేగం, పద్మావతి, ఆర్ట్ టీచర్ కె. సంజీవ్, సీఆర్పీ తిరుపతి తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

## ఓదెల మండలంలో ఎంపీడీఓగా వి. అనిల్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ...



ఓదెల,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో ఎంపీడీఓగా వి. అనిల్ రెడ్డి సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఓదెల మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వి. అనిల్ రెడ్డికి ఎంపీడీఓగా కేటాయింపులు రావడంతో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందరరేగా ఆయన కార్యాలయ సిబ్బంది నుంచి బాధ్యతలను అధికారికంగా స్వీకరించి, మండల అభివ ృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని వి. అనిల్ రెడ్డి తెలిపారు.ఇంతకు ముందు ఓదెల మండల ఎంపీడీఓగా విధులు నిర్వహించిన జి. తిరుపతి అంతర్గం మండలానికి బదిలీపై వెళ్లినట్లు అధికారులు వెల్లడించారు. కొత్త %ఖీూజ% ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన వి. అనిల్ రెడ్డికి కార్యాలయ సిబ్బంది, స్థానిక అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓదెలలో మహోన్నత మానవత్వం...

సాయమ్మ నేత్రదానంతో ఇద్దరికి కొత్త జీవితం...



ఓదెల,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన చెట్ల సాయమ్మ అనారోగ్య కారణాలతో సోమవారం మ ృతి చెందారు. కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచిన ఈ ఘటనలోనూ, మానవతా విలువలను ముందుంచుతూ ఆమె కుటుంబ సభ్యులు తీసుకున్న నిర?యం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. తమ ఆత్మీయుల మరణాన్ని కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే అవకాశంగా మలచుకుంటూ, సాయమ్మ నేత్రదానం చేయించేందుకు కుటుంబ సభ్యులు ముందుకు రావడం పలువురిని కదిలించింది. నేత్రదానం ప్రాధాన్యతపై డాక్టర్ మేరుగు భీష్మాచారి అవగాహన కల్పించడంతో, ఎల్‌వీపీ టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో సాయమ్మ కార్నియాలను సేకరించారు. అనంతరం వాటిని హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు తిరిగి చూపు లభించనుండటం విశేషం. ఒక కుటుంబం తీసుకున్న సాహసోపేతమైన నిర?యం వల్ల, ఇద్దరు వ్యక్తుల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త ప్రపంచం దర్శనమివ్వనుంది.నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యుల్లో కుమారులు%--%కోడళ్లు చెట్ల పెద్ద అల్లోజి నాగమణి, చెట్ల చిన్న అల్లోజి మణెమ్మ, కూతుళ్లు అల్లుళ్లు అలివేల, కీ.శే. సదాశివుడు, చిట్టెమ్మ, క ృష?య్య ఉన్నారు. తమ తల్లి, అత్త స్మృతికి అర్థవంతమైన నివాళిగా ఈ నిర?యం తీసుకున్నామని వారు తెలిపారు. బాధలోనూ ఇతరుల కళ్లలో వెలుగు నింపాలనే ఆలోచన తమకు ధైర్యాన్ని ఇచ్చిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ సందరరేగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు రామక ృషా?రెడ్డి,ముఖ్య సలహాదారులు రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, అల్లం సతీష్, క్యాతం మల్లేశం, మేర్గు సారంగం, భీమనపల్లి ప ృథ్వీరాజ్‌లు సాయమ్మ కుటుంబ సభ్యులను ఘనంగా అభినందించారు. ఈ తరహా సేవలు సమాజంలో నేత్రదానంపై మరింత అవగాహన పెంచుతాయని, మరెందరో ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.ఓదెలలో చోటుచేసుకున్న ఈ ఘటన, మరణానంతరం కూడా మనం ఇతరుల జీవితాల్లో వెలుగు నింపవచ్చని మరోసారి రుజువు చేసింది. సాయమ్మ జీవితం ముగిసినప్పటికీ, ఆమె నేత్రాల ద్వారా ఇద్దరికి చూపు ప్రసాదించి శాశ్వతంగా జీవించి ఉంటారని గ్రామస్తులు భావోద్వేగంగా పేర్కొంటున్నారు.

## పాపన్నపేట మండలం లింగాయిపల్లి గ్రామ పంచాయతీలో నూతన ప్రజా ప్రతినిధుల ప్రమాణ స్వీకారం...



మెదక్, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని లింగాయిపల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందరరేగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన సర్పంచ్‌గా నిమ్మగారి సిద్ధప్ప,ఉపసర్పంచ్‌గా నీరుడి రాజు ప్రమాణస్వీకారం చేశారు.అలాగే వార్డు సభ్యులుగా మధగల్ల రామరాజు, పెదొల్ల వనిత రవి,ఇట్టబోయిన రాములు తంగడపల్లి మల్లేష్, ఎల్లుపేట సాయిలు, కమ్మరి రామలక్ష్మి సుధాకర్, మధగల్ల మంజుల రామదాసు తదితరులు ప్రమాణస్వీకారం చేసి తమ పదవుల బాధ్యతలను చేపట్టారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పారదర్శకతతో పని చేస్తామని నూతన సర్పంచ్ నిమ్మగారి సిద్ధప్ప ఈ సందరరేగా తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ సమిష్టిగా పని చేస్తామని ఉప సర్పంచ్ నీరుడి రాజు పేర్కొన్నారు. గ్రామాభివ ృద్ధికి అందరి సహకారం అవసరమని, పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తామని నూతన వార్డు సభ్యులు ఈ సందరరేగా తెలిపారు.

## మానేరు చెక్ డ్యామ్ విధ్వంసం...

వాటర్ మాన్ ఆఫ్ ఇండియా రాజేంద్ర సింగ్ పరిశీలన..

ఓదెల,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** దేశంలో జల సంరక్షణ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన "వాటర్ మాన్ ఆఫ్ ఇండియా" గా ప్రసిద్ధి చెందిన రాజేంద్ర సింగ్ నేడు మానేరు జిల్లాలోని తనుగుల ప్రాంతానికి వచ్చి కొద్దిరోజుల క్రితం ఇసుక మాఫియా కారణంగా ఎదురైన విధ్వంసాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా మానేరు నదిలోని చెక్ డ్యామ్ ని సైట్‌లో పరిశీలించిన రాజేంద్ర సింగ్, చెక్ డ్యామ్ పేలుడు కారణంగానే విధ్వంసం సంభవించిందని వెల్లడించారు. మానేరు నది దేశంలో జలాశయాల ఊపిరితిత్తుల" లాంటిదని, డీసిల్టేషన్ పేరుతో ఇసుక త్రవ్వకాలు చేయడం తప్పనిసరిగా అడ్డుకోవాల్సిన విషయం అని స్పష్టం చేశారు. విధ్వంసానికి పాల్పడినవారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని, రైతుల భవిష్యత్తును ద ృష్టిలో పెట్టుకొని చెక్ డ్యామ్‌ను వెంటనే పునర్నిర్మించాలని రాజేంద్ర సింగ్ కోరారు.ఈ కార్యక్రమంలో మానేరు పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు నోముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మానేరు విధ్వంసాన్ని దేశంలోని ప్రముఖ జల నిపుణులతో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. దోషులను ఉన్నత న్యాయస్థానాల్లో నిలబెడతామని, అలాగే ఎన్జీటీ తీర్పును గౌరవించి మానేరు నదిలో ఇసుక త్రవ్వకాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ జల రంగ నిపుణులు వీరమల్ల ప్రకాశ్ వివరించిన వివరాల ప్రకారం, గత ప్రభుత్వాలు చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ వివరాలను పునరుద్ధరించి, మానేరు విధ్వంసంపై భిన్న అభిప్రాయాలున్నప్పటికీ, దేశంలో ప్రసిద్ధ జల నిపుణులను పిలిపి పరిశీలన చేపట్టడం విశేషమని అన్నారు.కార్యక్రమంలో చెక్ డ్యామ్ నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు బీవీ రావు, వాక్ ఫర్ వాటర్ స్వఛేద సంస్థ ప్రతినిధి కరుణాకర్ రెడ్డి, ఎన్జీటీ పిటిషనర్లు సంధి సురేందర్ రెడ్డి, చిటికేసి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.నోబెల్ "వాటర్ మాన్" రాజేంద్ర సింగ్ వెలిబుచ్చిన అభిప్రాయాలను ప్రభుత్వం గౌరవించి, తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని పరిశీలకులు డిమాండ్ చేశారు.

## పన్నూరు సర్పంచ్ గా చిందం మహేష్ పదవి స్వీకరణ...



రామగిరి,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** రామగిరి మండలం పన్నూరు గ్రామంలో సోమవారం నూతన సర్పంచ్‌గా ఎన్నికైన చిందం మహేష్ అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు.ఎంపీ ఓ మౌనిక ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం చిందం మహేష్ మాట్లాడుతూ.. పన్నూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు పారిశుధ్యం, అంతర్గత రహదారులు, విద్యుత్, వీధి దీపాలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, పేదల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో పారదర్శక పాలన అందించి, ప్రతి సమస్యకు సమగ్ర పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా మహిళలు, రైతులు, యువత అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని అభివ ృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క ృషి చేస్తామని అన్నారు. గ్రామ శుభ్రత, పచ్చదనం, ఆరోగ్యం వంటి అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారిస్తామని చెప్పారు. అదే విధంగా ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ అభివ ృద్ధికి అందరూ ఐక్యంగా పని చేయాలని కోరారు.

## నూతన సర్పంచులు, వార్డు సభ్యుల విజయంపై మహదేవుని శ్రీనివాస్ శుభాకాంక్షలు...



కొమురవెల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ నూతనంగా గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులకు హ ృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసంతో విజయం సాధించిన ప్రతినిధులను అభినందిస్తూ,గ్రామ ప్రజాస్వామ్యానికి ఇది శుభారంభమని ఆయన గుర్తుచేశారు.గ్రామాభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేయాలని, ప్రజల సేవే ప్రతినిధుల ప్రధాన లక్ష్యం కావాలని శ్రీనివాస్ అన్నారు. గ్రామాలు రాష్ట్ర అభివ ృద్ధికి పునాదిగా నిలుస్తాయని, ప్రజల నమ్మకాన్ని ఎల్లప్పుడూ నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉన్నట్లు ఆయన చెప్పారు.ఇవి కాకుండా, గ్రామాభివ ృద్ధి కార్యక్రమాలలో ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని, ప్రతినిధులు ప్రజల సంకల్పాలను, ఆశలను పరిపూర?ంగా ప్రతిబింబించాల్సిన బాధ్యత ఉందని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు.

## మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాక వెంకటస్వామి వర్ధంతి వేడుకలు...



మంథని,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వర్గీయ (కాకా) గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు నూకల బానయ్య, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ శంకర్ లు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో కాకా కీలక పాత్ర పోషించారని తెలిపారు. హైదరాబాద్లో ఇండ్లు లేని వేలది మందికి గుడిసెలు వేయించి పట్టాలు ఇప్పించారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి క ృషి చేశారన్నారు. ప్రైవేట్ రంగంలో తొలిసారి పెన్షన్ స్కీమ్ తీసుకొచ్చారన్నారు. కాకా వెంకటస్వామి వారసులు గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీక ృష?లు కాక వారసత్వాన్ని ముందు తీసుకెళుతున్నారన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, యువనేత దుద్దిళ్ళ శ్రీను బాబులు ముఖ్య పాత్ర పోషించి పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీక ృష? ను భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. పెద్దపెల్లి ఎంపీగా మంథని నియోజక వర్గానికి ఎంపీ నిధులను కేటాయించి ఈ ప్రాంత అభివ ృద్ధికి తోడ్పాటు చేయాలని నాయకులు కోరారు. వెంకటస్వామి ఆనాడు సింగరేణి మరి ఎఫ్సీఐ కంపెనీలు నష్టాలలో కోరుకుపోతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి దానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి లాభాల బాటలో వేసినటువంటి మహానేత వెంకట స్వామివారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు

## మంథనిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...



మంథని. **ఆకాంక్ష డిసెంబర్ 22 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలను మంథని గాంధీ చౌక్ లో పండుగ వాతావరణం నెలకొనేల ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కేక్ కటింగ్ తో పాటు చిన్నారుల న ృత్యాలు, క్రైస్తవ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమానికి వాక్యం ఉపదేశకులుగా విచ్చేసిన కొంగ్ర హానోక్ క్రీస్తు జన్మ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వ్యవసాయ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న , విద్యుత్ సలహా మండలి సభ్యులు శశిభూషణ్ కాచే మైనారిటీ వెలేరే సీనియర్ అసిస్టెంట్ అప్ప అభరర్, మంథని తాసీల్దార్ మహమ్మద్ అరిఫోద్దీన్ ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ , మంథని ఆర్ ఐ పిఏసిఎస్ ఎక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ ,మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, హాజరై క్రిస్మస్ ఆశీస్సులు అందరి పై ఉండాలని, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిసిఓసి కమిటీ ప్రెసిడెంట్ ఐతు ఎలీషా, ఎంసీపీఎఫ్ కమిటీ ప్రెసిడెంట్ ఐతు డేవిడ్, వైస్ ప్రెసిడెంట్ జయరాజు, జనరల్ సెక్రెటరీ కన్నూరి అశోక్, కోశాధికారి ఆర మల్ల దైవక ృపాకర్, జోషి కమిటీ సభ్యులు సిహెచ్ సుదర్శన్ , కాసిపేట జోసఫ్ , మంథని నవీన్, పాస్టర్లు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు...



మంథనిరూరల్, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** మంథని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) లో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సందరరేగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ గణిత బోధానోపకరణాల మేళా, గణిత క్విజ్, గణిత జ్ఞాపకశక్తి పరీక్ష పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత మరియు ఉపాధ్యాయులు జి. భరత్ రెడ్డి, బి. విజయ్ కుమార్, డి. కుమార్, సురేష్, శ్రీనివాస్,బి.మధుసూదన్ ఎం. రమేష్, పోచయ్య, కేశవులు, రవీందర్, ఉమా మహేశ్వర్, శేషాద్రి పరంజ్యోతి, పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా గణిత దినోత్సవం...

### విద్యార్థుల సృజనాత్మక ప్రదర్శనలతో ఆకర్షణ...




పెద్దపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** గణిత శాస్త్రవేత్త, మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గాయత్రి విద్యానికేతన్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి పాఠశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ మేడమ్ రజిని దేవి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.విద్యార్థులు 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉత్సాహభరితంగా పాల్గొని, వివిధ గణిత ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఇందులో తేదీ ద్వారా రోజు తెలుసుకోవడం వయస్సు లెక్కింపు గణిత పజిల్స్ వంటి క్రియాశీల ప్రదర్శనలు హైలైట్‌గా నిలిచాయి. ఈ ప్రదర్శనల ద్వారా విద్యార్థులు గణితాన్ని ప్రాక్టికల్ విధానంలో తెలుసుకోవడమే కాక, తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం జరిగింది.కార్యక్రమానికి ఉపాధ్యాయుల సహకారం, విద్యార్థుల ఉత్సాహం, తల్లిదండ్రుల భాగస్వామ్యం ప్రత్యేక వరా?న్ని జోడించాయి. నిర్వాహకుల ప్రకారం, ఈ తరహా గణిత ఆధారిత కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ వేడుకలో ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, గణిత ఉపాధ్యాయులు రాజ్ కుమార్, నవ్య, సుష్మ, దీపిక, సుప్రియ, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. గణిత ప్రదర్శనలు తల్లిదండ్రులు, సందర్శకులను ఎంతో ఆకర్షించాయి.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తి, సృజనాత్మకత మరింత పెరిగిందని, తద్వారా భవిష్యత్తులో విజ్ఞానానికి పునాది పడినట్టే అన్న అభిప్రాయాలను నిర్వాహకులు వ్యక్తం చేశారు.

## పెద్దపల్లి జిల్లాలో కొత్త సర్పంచ్‌లకు ప్రమాణ స్వీకారం...





పెద్దపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** పెద్దపల్లి జిల్లా పలు మండలాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు ఈరోజు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో బీజేపీ బలపరిచిన అభ్యర్థి వేల్పుల రమేష్ నూతన సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు ఉప సర్పంచ్ కొండ శ్రావ అట్లా కుమార్ మరియు గ్రామ వార్డు సభ్యులు కూడా అధికారిక పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా రమేష్ తెలిపారు, "గ్రామాభివృద్ధి మా ప్రాధాన్యం. ప్రతి ప్రాజెక్ట్, సేవలో గ్రామ ప్రజల హక్కులను ముందుగా చూసుకుంటాం అదే సమయంలో జూలపల్లి మండలంలోని వెంకటరావుపల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్ మచ్చ అరుణ యాదగిరి కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె స్థానిక అభివృద్ధి కార్యక్రమాలు, విద్య, ఆరోగ్య, మౌలిక సదుపాయాలపై మరింత శ్రద్ధ చూపించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని కొత్త సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక రాజకీయ వర్గాలు ఈ సర్పంచ్‌ల అధికారం గ్రామాభివృద్ధికి ఒక కొత్త దశగా మారుతుందని విశ్లేషిస్తున్నాయి.

## వట్టెం నవోదయ పూర్వ విద్యార్థుల ఘన సమ్మేళనం...




బిజినేపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో సోమవారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వట్టెం నవోదయ పూర్వ విద్యార్థుల సంఘం (నావ) సంయుక్తంగా ఆధ్వర్యంలో నిర్వహించింది. సుమారు 25 బ్యాచుల పూర్వ విద్యార్థులు, రెండు వందలపైగా మంది ఈ సందర్భంగా పాల్గొన్నారు. సమ్మేళనంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది 7వ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన ఓపెన్ డైనింగ్ హాలును ప్రారంభించడం. ఆ హాలును ఆ బ్యాచ్ విద్యార్థులు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.నావ అధ్యక్షుడు డా. రాజేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నవోదయ పూర్వ విద్యార్థి,గద్వాల డిసిసి అధ్యక్షులు ఎం. రాజీవ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నావ ఆధ్వర్యంలో బోర్డు పరీక్షల టాపర్లు, ఐఐటి క్రాకర్లకు బహుమతులను మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థి, నాగర్ కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. గీతాంజలి అందజేశారు. కనుక్కన్నా, పలు సివిల్స్, గ్రూప్ 1, మిలిటరీ సేవలో ఉన్న పూర్వ విద్యార్థులు, రాజీవ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శులు రామకృష?, కార్తీక్, కోశాధికారి వినోద్, ప్రిన్సిపాల్ పి. భాస్కర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జీ. జానకిరాములు, అల్మినీ సమన్వయకర్త వి. భాస్కరాచారి, పూర్వ ఉపాధ్యాయులు ఎం. వెంకట్ రెడ్డి, జెట్టి శ్రీనివాసులు తదితరులను 7వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.అధ్యక్షులు డా. రాజేష్, రాజీవ్ రెడ్డి, ప్రముఖ క్యాన్సర్ నిపుణులు డా. రాజేష్ గౌడ్, %×=ా% శశికాంత్, గ్రూప్ 1 అధికారులు వెంకటేష్, రాఘవేంద్ర, చంద్ర ప్రకాష్ తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.వక్తలు మాట్లాడుతూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నవోదయ విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవడం గర్వకారణం అని పేర్కొన్నారు. అలాగే, తమ స్థిరమైన విజయాలను మిగతా నవోదయ విద్యార్థుల పాఠశాల అభ్యర్థులకు మార్గదర్శకంగా ఉపయోగపడేలా చేయాలని సూచించారు.ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, భాస్కరాచారి, వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు తదితర ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ విద్యార్థులను ప్రేరేపించారు.సమ్మేళనం సాంస్కృతిక కార్యక్రమాలతో ముగిసింది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మధుర జ్ఞాపకాలతో ఈ సమావేశాన్ని నిలిచిపోయారు.

## పాలెం డిగ్రీ కళాశాలలో

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వర్క్‌షాప్...




బిజినేపల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు గణిత ప్రేరణ నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెం లోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం డిసెంబర్ 15 నుంచి 21 వరకు గణిత వారోత్సవాలు ఏర్పాటు చేయబడ్డాయి. వారోత్సవాల కన్వీనర్, వర్క్‌షాప్ చైర్మన్, ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు సాగినట్లు కళాశాల వర్గాలు తెలిపారు. వారోత్సవాల క్రమంలో మెంటల్ ఎబిలిటీ టెస్ట్, పోస్టర్ ప్రెజెంటేషన్, గణిత శాస్త్రం పై ఉపన్యాస పోటీలు, గణిత రంగోలి, గణిత స్కాలర్ షిప్ టెస్టు, గ్రూప్ డిస్కషన్ పోటీలు నిర్వహించబడ్డాయి. సోమవారం ముగింపు కార్యక్రమంలో ప్రత్యేకంగా వర్క్‌షాప్ నిర్వహించబడింది.వర్క్‌షాప్‌లో రామానుజన్ గణితశాస్త్రానికి చేసిన కృషి ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు వివరించబడింది. ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ, "విద్యార్థులు తమ ఇష్టమైన రంగాలలో ఏకాగ్రతతో కృషి చేసి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. గణితం లోని ఘనతను ప్రపంచానికి తెలియజేసిన ఘనుడు రామానుజన్" అని అభిప్రాయపడ్డారు.రామానుజన్ జీవితంలోని ముఖ్య సంఘటనలు ఆయన గణిత ఆవిష్కరణల ద్వారా భారతీయ కీర్తిని పెంచిన విధానం,అలాగే ఆర్యభట్టు, భాస్కరాచార్య, బ్రహ్మగుప్త వంటి గణిత మేధావులను గుర్తుచేశారు. ప్రపంచంలో గొప్ప మేధావుల విషయమై మాట్లాడుతూ, మన దేశం నుండి తప్పనిసరిగా శ్రీనివాసన్ రామానుజన్ గురించి ప్రత్యేకంగా చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో వారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు, గణిత స్కాలర్ షిప్ టెస్టులో అధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ. 2,500 నగదు బహుమతి అందజేశారు. అలాగే వర్క్‌షాప్‌కి హాజరైన 92 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు నాగరాజు, శివ, రాధ కుమారి, స్వప్న, నాగలింగం, వెంకటేష్, రమేష్, ప్రవళిత, మనోజ్, యాదగిరి, ప్రకాష్, రాములు, స్వప్న, సీనియర్ అసిస్టెంట్ కవిత, జూనియర్ అసిస్టెంట్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తి, జ్ఞానార్జన పట్ల ప్రేరణను పెంపొందించడంలో కీలకమైంది.

## కారుకొండ పాఠశాలలో

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం...



బిజినేపల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** బిజినేపల్లి మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల కారుకొండలో శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవంగా ఘనంగా ఉపాధ్యాయులు విద్యార్థులు సోమవారం జరుపుకున్నారు. విద్యార్థులకు గణిత క్విజ్, పాటల, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష? ఉపాధ్యాయులు రామకృష? , శ్రీకాంత్, భాగ్యలక్ష్మి, భారతి , లావణ్య చెన్నమ్మ విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉడుగుల కట్టయ్య గౌడ్ కు నివాళులు...



వరంగల్,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఊడుగుల కట్టయ్యకు ఉప్పరపల్లి విద్యా, ఉద్యోగ, వ్యాపార వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. కట్టయ్య దశ దిన కర్మ కార్యక్రమంను సోమవారం వారి స్వగృహంలో నిర్వహించగా ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కట్టయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కట్టయ్య కుమారులు ఉడుగుల ఐలయ్య,రమేష్, శ్రీను,రాజు లను పరామర్శించారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కట్టయ్య తన కుటుంబం కోసం ఎంతో శ్రమించి పిల్లలను పెద్ద చేశారని,కుమారుల సేవలు సమాజానికి అవసరమని, మీరు చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బోయిని శ్రీనివాస్,సంగెం శంకర్,రాజు, బుడుగుల రమేష్, సాంబయ్య, కట్టయ్య, రాజు, తదితరులతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## బ్లాక్ మెయిల్ చేస్తున్న ముఠాను

## పట్టుకున్న కాచిగూడ స్టేషన్ హౌస్ ఆఫీసర్...

### సన్మానించిన ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి...



హైదరాబాద్, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** బ్లాక్ మెయిల్ చేస్తున్న ముఠాను పట్టుకున్న కాచిగూడ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ను ఈస్ట్ జోన్ డి సి పి. బాలస్వామి. సన్మానించారు. మూడు కమిషనరేట్ లలో ఆర్ టి సి ఉద్యోగులను బ్లాక్మెయిల్ చేస్తున్న ఘటన లో కీలక నిందితున్ని పట్టు కోవడం లో ముఖ్య పాత్ర పోషించిన కాచిగూడ ఇన్స్పెక్టర్ టి. జ్యోష్న ను ప్రశంశ పత్రం తో పాటు రివార్డ్ ను అందించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ జోగుల నర్సయ్యా, సుల్తాన్ బజార్ ఏ సి పి. మత్తయ్య పాల్గొన్నారు.

## సమాజంలో ఉన్న వ్యవస్థలో మార్పు రావాలి...

### ప్రజాపాలన, పరివార్తన అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం...





హైదరాబాద్, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** ప్రజాపాలన, పరివార్తన అనే అంశం పై ఆచార్య డి ఎమ్ రవిప్రసాద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం తన కార్యాలయం లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న విభేదాల కారణంగా మనం వెనుక పడి ఉన్నామని, కాగా ప్రజలు పాలకులను నిలదీసినపుడే వారిలో చలనం వస్తుందని అన్నారు. అనంతరం ఆచార్య రవిప్రసాద్ మాట్లాడుతూ ముందుగా సమాజంలో ఉన్న వ్యవస్థ లో మార్పు రావాలి, ప్రతి ఒక్కరు సమాజం కొరకు,, మన భవిష్యత్ కొరకు ఎం చేయాలి అనే ఆలోచన ఉన్నపుడే మార్పు వస్తుంది. అనంతరం ఆచార్య రవిప్రసాద్ రచించిన ప్రేమపురాణం అనే పుస్తకాని అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకుడు, సామజిక వేత్త కాషామొల్ల కృష? మాట్లాడుతూ సమాజం లో వస్తున్న కుల తత్వ, విభేదాల వల్ల మార్పు రాదు, సృష్టి లో ప్రధాన మైన పాత్ర ప్రేమ అనే పదం దీన్ని మనం ఎంత పొగిడిన తక్కువే ఆచార్య రవిప్రసాద్ రచించిన ప్రేమపురాణం అనే పుస్తకం వల్ల జనాలో మార్పు తప్పక వస్తుందన్నారు. ఈ సమావేశంలో పలువురు వక్తలు, విద్యావేత్తలు. ప్రముఖ సంఘ సేవకుడు, బిల్డర్. ఇ. వెంకటస్వామిగౌడ్, నాయవాది ప్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బోడం పహాడ్ సర్పంచ్,

## ఉపసర్పంచ్ లను ఘనంగా సన్మానం...



రంగారెడ్డి,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** రంగారెడ్డి జిల్లాలో లోని బోడం పహాడ్ గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య, ఉపసర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ లను ప్రముఖ సంఘ సేవకుడు కాషా మొల్ల కృష?, కొత్త పల్లి యాదయ్య తో కలిసి ఘనంగా సన్మానించారు. వీరితో పాటు వార్డ్ సభ్యులుగా గెలుపొందిన కే. చంద్రకళ, కే. సువర?, ఎస్ రాఘవేంద్ర, కె లావణ్య, సి. శ్రీనివాస్, కె. కృష?వేణి, కె. ఆనంద్ లను వీరువురు ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం లో ఉన్న సమస్యలు నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం ఉపసర్పంచ్ మాట్లాడుతూ గ్రామభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతను అందించాలన్నారు.

## వేణుగోపాల చారిని కలిసిన హ్యూమన్ రైట్స్

## నేషనల్ పొలిటికల్ చైర్మన్ వీరబొమ్మ రమేష్...



హైదరాబాద్, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** మాజీ కేంద్ర విద్యుత్ మరియు సాంప్రదాయేతర ఇంధన శాఖ మంత్రిగా మరియు వ్యవసాయ మంత్రి సముద్రాల వేణుగోపాల చారిని హ్యూమన్ రైట్స్ నేషనల్ పొలిటికల్ చైర్మన్ వీరబొమ్మ రమేష్ సోమవారం ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ శ్రీధర్ తో కలిసి వేణుగోపాల చారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈసందర్బంగా ఆయనను శాలువాతో ఘననగా సత్కరించారు.

## బేగంపేటలోని కలినరీ అకాడమీ

## ఆఫ్ ఇండియా మరో ప్రపంచ రికార్డు...





హైదరాబాద్, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** బేగంపేటలోని కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా మరో ప్రపంచ రికార్డుకు సిద్ధమైంది. ఇప్పటికే ఐదు 5 రికార్డులు సాధించిన సంస్థ ఇప్పుడు మరో రికార్డుపై దృష్టి పెట్టింది. పూర్వ కాలం మన తాతలు ముత్తాతలు తయారు చేసిన సంప్రదాయ వంటకాలను నేటి తరం విద్యార్థులు తయారు చేసి ఔరా అనిపించారు. కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన వంటకాలు మాత్రమే కాదు. దేశములోని వివిధ రాష్ట్రాలలో ఉన్న ప్రసిద్ధి వంటకాలను తయారు చేశారు.క్రిస్మస్ సందర్భంగా పరంపరగాట పాక కళ పేరుతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 104 వంటకాలను, 104 మంది విద్యార్థులు తయారు చేయడం విశేషం. ఆ రోజుల్లో ఏ విధంగా వంటకాలు తయారు చేశారో... ఆ విధంగానే చేయడం మరో విశేషం.ఇందులో ఎలాంటి గ్యాస్ స్టవ్ వినియోగించకుండా కేవలం కట్టెల పొయ్యి, పొట్టు పొయ్యి మట్టి పోయి ఇసుక తో వంట చేయడం ఇలా అనాడు మన పూర్వీకులు చేసిన విధానం మన కళ్ళముందు ప్రత్యక్షంగా చూపించారు. ఇలా ఇప్పటి వరకు ప్రపంచంలో ఒకే సారి వందకు పైన ఏకకాలంలో వందమంది కి పైగా వంటకాలను చేయలేదని కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ సుధాకర్ రావు తెలిపారు. మన పూర్వీకులు ఆయిల్ లేకుండానే వంటకాలను అదుతేంగా తయారు చేశారని ఆనాటి ఆ వంటకాలను నేటి యువతరం రీసెర్చ్ చేసి తయారు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇప్పటికే పలు రికార్డులు వచ్చాయని ఈ రికార్డు సైతం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలకు చెందిన చెఫ్ మాస్టర్స్ తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలను విధానాన్ని చూసి విద్యార్థులను అభినందించారు.

## గాదె ఇన్నయ్య అరెస్టు పిరికి పందుల చర్య..

### సీపీఐ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్...



హైదరాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** గాదె ఇన్నయ్య అరెస్టు పిరికి పందుల చర్య అనిసీపీఐ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ విమర్శించారు. గాదె ఇన్నయ్య, పేద ప్రజల పక్షాన వారి హక్కుల కోసం ప్రజాస్వామిక వ్యవస్థ కొరకు తన గొంతును బలంగా, ముక్యంగా ఆదివాసీల హక్కుల కోసమే ప్రభుత్వని గట్టిగా వినిపిస్తున్నరాన్నేరు. భారత్ బచావో సంస్థతో జాతీయ, సదస్సు లు,సెమినార్ లు, ఆ సంస్త ద్వారా ,ప్రొపెసర్ లు, డాక్టర్లు,న్యాయవాదులు,హక్కుల నేతలు అందరితో భారత్ బచావో సంస్త నడుస్తున్నది ,సంస్త రాజ్య హింస, ప్రభుత్వం ఆదివాసీల పై చేస్తున్న దమన కండ,బూటకపు ఎన్కౌంటర్ ల పై తన గలని, గట్టిగా వినిపిస్తున్న సంస్త నిర్వాహకుడు గాదె ఇన్నయ్య ను బీజేపీ ప్రభుత్వం కక్ష గట్టి ఇన్నయ్య ను అరెస్టు చేయడం అంటే ప్రజాస్వామ్య,పేదల హక్కుల గొంతులను నొక్కడమే అవుతుందని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలవల్ల రేవంత్ రెడ్డి,ప్రభుత్వం,బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా పరిణామాలు ఉంటాయని ఆయన తీవ్రంగా ఉంటుంది అని ఆయన హెచ్చరుంచారు.

## ముగిసిన భారత రాష్ట్రపతి

## హైదరాబాద్ శీతాకాల పర్యటన..

### గవర్నర్ , ముఖ్యమంత్రి వీడ్కోలు...



హైదరాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** భారత రాష్ట్రపతి హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష? దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృషా?రావు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో తాజాగా విద్యార్థి నాయకులపై దాడి..




బంగ్లాదేశ్, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** బంగ్లాదేశ్ లో విద్యార్థి నాయకులపై దాడి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాల్పుల్లో గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థి, తిరుగుబాటు నాయకుడు, భారత్ వ్యతిరేక వ్యాఖ్యలు చేసే షరీఫ్ ఉస్మాన్ హాది (32) మరణించిన విషయం తెలిసిందే. తాజాగా మరో విద్యార్థి నాయకుడిపై దాడి జరిగింది. నేషనల్ సిటిజన్ పార్టీ నేత మొతలేబ్ పై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో సిక్దర్ తల ఎడమవైపు తుపాకీ తూటా దూసుకెళ్లింది దీంతో అతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు చికిత్స పొందుతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.కాగా, హాది మరణించడంతో ఆ దేశంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. నిరసనకారులు వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నారు. నిరసనకారులు గురు, శుక్రవారాల్లో దేశంలో పలుచోట్ల నిరసనలు చేపట్టడంతో హింస, విధ్వంసం చోటు చేసుకుంది. అల్లర్లలో ఒక హిందువు హత్యకు గురి కాగా, పలువురు నిరసనకారులు, పౌరులు గాయపడ్డారు. ప్రస్తుతం ఆ దేశంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ మరో విద్యార్థి నాయకుడిపై దాడి ఆందోళన కలిగిస్తోంది.

## సర్పంచ్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో విచిత్ర పరిస్థితి...

### ఇద్దరు అభ్యర్థులు గెలిచినట్లుగా ధ్రువీకరణ పత్రాలు..

### తలలు పట్టుకున్న అధికారులు...







మహబూబాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** సర్పంచ్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో విచిత్ర పరిస్థితి ఎదురైంది. ఎన్నికల్లో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు గెలిచినట్లుగా ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంతో గందరగోళం నెలకొంది. ప్రమాణస్వీకారానికి ఇద్దరు అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుని రావడంతో అధికారులు తలలు పట్టుకోవాల్సి వచ్చింది. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఇటీవల విడుదలైన ఫలితాల్లో దామరవంచ గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి స్వాతి మూడు ఓట్ల తేడాతో విజయం సాధించిందని తొలుత అధికారులు ప్రకటించారు. ఆమెకు గెలుపు ధ్రువీకరణ పత్రం కూడా అందజేశారు. అయితే స్వాతికి గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేసిన అరగంట తర్వాత కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సుజాత ఒక్క ఓటు తేడాతో గెలిచిందని ప్రకటిస్తూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరోసారి ఫలితాన్ని వెల్లడించారు. సుజాతకు కూడా గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేశారు.దీంతో ఇద్దరు అభ్యర్థులు కూడా ప్రమాణస్వీకారానికి భారీగా ఏర్పాట్లు చేసుకున్నారు. తమ బంధువులు, సన్నిహితులను ఆహ్వానించారు. అయితే ప్రమాణస్వీకారానికి ఇద్దరు అభ్యర్థులు రావడంతో అధికారులు షాకయ్యారు. దీంతో ఎవరు నిజమైన సర్పంచ్ అన్నది తెలియక అధికారులు తలలు పట్టుకున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిఈ ఘటన ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది.

# అపాయింట్‌మెంట్లు వాయిదా..

భారత్‌లో చిక్కుకుపోయిన వందలాది మంది హెచ్ 1 బి వీసాదారులు...



న్యూఢిల్లీ,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** ఈ నెల ప్రారంభంలో తమ వర్క్ పర్మిట్లను పునరుద్ధరించుకోవడానికి భారత్‌కు తిరిగి వచ్చిన వందలాది మంది హెచ్ 1 బి వీసాదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అమెరికా కాన్సులర్ కార్యాలయాలు ఇప్పటికే ఖరారైన అపాయింట్‌మెంట్లను వాయిదా వేశాయి. డిసెంబర్ 15 -26 మధ్య షెడ్యూల్ చేసిన అపాయింట్‌మెంట్లు వచ్చే ఏడాదికి వాయిదా పడ్డాయి. దీంతో వర్క్‌పర్మిట్ల పునరుద్ధరణ కోసం భారత్‌కు వచ్చిన వందలాది మంది హెచ్-1బీ వీసాదారులు ఇక్కడే చిక్కుకుపోయారు. ఈ సమయంలో అమెరికాలో సెలవుల కావడం, యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ విధానం కూడా ఈ పరిస్థితి కారణంగా తెలుస్తోంది. ఈ మేరకు వాషింగ్టన్ పోస్ట్ ఓ కథనాన్ని వెలువరించింది. హెచ్-1బీ 'వెట్టింగ్'హెచ్-1బీ, హెచ్-4 వీసాల దరఖాస్తుదారుల సామాజిక మాధ్యమాల ఖాతాల ప్రాథమిక వడపోత, క్షుణ?మైన తనిఖీలను అమెరికా ప్రభుత్వం ఇటీవలే ప్రారంభించిన విషయం తెలిసిందే. ట్రంప్ ప్రభుత్వం వలసలపై కొరడాను ఝుళిపిస్తున్న నేపథ్యంలో స్టేట్ డిపార్ట్‌మెంట్ ఈ నెల 3న జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఈ తనిఖీలు జరుగుతున్నాయి. అమెరికన్ వీసాను పొందడం గొప్ప అవకాశమని, అది ఒక హక్కు కాదని ఈ ఆదేశాలు పేర్కొన్నాయి. అమెరికాలోకి అనుమతించదగని వారిని గుర్తించేందుకు లోతుగా తనిఖీలు చేస్తున్నారు. హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులపై ఆధారపడినవారు హెచ్-4 వీసా కోసం దరఖాస్తు చేస్తారు. హెచ్-1బీ, హెచ్-4, ఎఫ్, ఎం, జే నాన్ ఇమిగ్రెంట్ వీసా దరఖాస్తుదారులందరూ తమకు గల అన్ని సామాజిక మాధ్యమాల ఖాతాల ప్రైవసీ సెట్టింగ్స్‌ను 'పబ్లిక్'కు మార్చాలని యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఈ నెల 3న జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొంది. పూర్తి స్థాయి తనిఖీలు (వెట్టింగ్)లో అందుబాటులో ఉన్న అన్ని రకాల సమాచారాన్ని ఉపయోగించుకుని అమెరికాలోకి అనుమతించదగని వారిని గుర్తిస్తామని తెలిపింది. జాతీయ భద్రతలో భాగంగానే ఈ నిర?యం తీసుకున్నట్లు అగ్రరాజ్యం తెలిపింది.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ..

సుక్మా జిల్లాలో ఆయుధ కర్మాగారం ధ్వంసం..



ఛత్తీస్‌గఢ్,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** ఇప్పటికే ఆపరేషన్ కగార్ తో కకావికలమైన మావోయిస్టుల కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా లోని మావోయిస్టుల ఆయుధ కర్మాగారాన్ని భద్రతాబలగాలు, పోలీసులు సంయుక్తంగా ధ్వంసం చేశారు. దాంతో అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కుట్రను భగ్నంచేశారు. సుక్మా జిల్లా మీనాగట్టా అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలతోపాటు పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈ సందరరేగా మావోయిస్టులు నిర్వహిస్తున్న ఆయుధ తయారీ కేంద్రాన్ని భద్రతాబలగాలు గుర్తించాయి. అందులో భారీ ఎత్తున ఉన్న ఆయుధాలను, సింగిల్ షాట్ రైఫిల్స్‌ను, డిటోనేటర్లను, భారీ పేలుడు పదార్థాలను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. అలాగే భద్రతాదళాలే లక్ష్యంగా బాంబుల తయారీకి సంబంధించిన మెటీరియల్‌ను సైతం వారు పేల్చేశారు. 2026 మార్చి నెల ఆఖరులోపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందుకోసం మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో కేంద్ర భద్రతా బలగాలతోపాటు ఆ రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందరరేగా జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వందల సంఖ్యలో మావోయిస్టులను భద్రతా బలగాలు అరెస్ట్ చేశాయి. ఇక జార?ండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రభుత్వాల ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు.

# ప్రమాదం ఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద కారణాలపై డీసీపీ విచారణ...

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు తీసుకుంటాం...

మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్...



గోదావరిఖని క్రైం,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఇందారం క్రాస్ రోడ్ సమీపంలో ఉదయం మహారాష్ట్ర చంద్రాపూర్ నుంచి వరి నాట్లు వేసేందుకు 22 మంది కూలీలతో సుల్తానాబాద్ వెళ్తున్న ట్రాలీ వాహనం రోడ్డు ప్రక్క పార్క్ చేసి ఉండగా దానిని లారీ వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు చనిపోయారు. 14 మంది గాయపడగా వారిని మెరుగైన చికిత్స కోసం చంద్రపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. అట్టి ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ స్వయంగా సందర్శించి ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదం కి గల కారణాలు అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందరరేగా మాట్లాడిన డీసీపీ ప్రమాదం జరగడానికి ఖచ్చితమైన కారణాలను తెలుసుకోవాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తక్షణమే భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని సూచించారు. డీసీపీ వెంట జైపూర్ ఏసీపీ ఆర్ వెంకటేశ్వర్లు, జైపూర్ సీఐ నవీన్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# విధుల్లో పారదర్శకత పాటించాలి...

రామగుండం పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి...



గోదావరిఖని క్రైం, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** రామగుండం పోలీస్ స్టేషన్ ను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ కేసులు వివరాలు, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ సంధ్యారాణి ని అడిగి తెలుసుకున్నారు. డీసీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బందిని అన్ని డ్యూటీ లు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ సంధ్య రాణి ఉన్నారు.

# గోదావరిఖనిలో కూల్చివేతలపై నిరసన...

ఆకుల మల్లేష్ దుకాణ భవనం తిరిగి నిర్మాణం చేయాలి..



గోదావరిఖని, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న కూల్చివేతలకు నిరసనగా ఆకుల మల్లేష్ దంపతులు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందరరేగా రామగుండం మాజీ శాసన సభ్యులు, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ.... ఆకుల మల్లేష్ షాపు కూల్చిన స్థలంలోనే దుకాణం తిరిగి నిర్మించాలని దీనికి ఎమ్మెల్యే



మాక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని కూల్చిన నిర్మాణ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అభివ ృద్ధి పేరిట కొనసాగుతున్న కూల్చివేతలు సామాన్యుల జీవితాలను రోడ్డుపై పడేసే విధంగా జరుగుతున్నాయన్నారు. నిజమైన అభివ ృద్ధి కమీషన్ల కోసమే కాకుండా ప్రజల హక్కులను కాపాడే విధంగా ఉండాలని అతను గతంలో గాంధీనగర్, ఎన్టీపీసీ, లక్ష్మీనగర్, ఓల్డ్ అశోక్ టాకీస్ ప్రాంతాలలో కూల్చిన దుకాణాలకు నష్ట పరిహారం చెల్లించి తిరిగి నిర్మించాలనే డిమాండ్ కూడా వ్యక్తం చేశారు. న్యాయం కోసం చేస్తున్న పోరాటం ఈప్రాంతంలోని ఇతర అన్యాయాల ప్రతినిధిగా నిలుస్తుందని, అందరూ సహకరించి కూల్చివేతల కారణంగా రోడ్డుపై పడ్డ కుటుంబాలను మద్దతు ఇవ్వాలని సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నేతలు కౌశిక హరి, గోపు, అయిలయ్య యాదవ్, కౌశిక లత, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల క ృష?, వేణీ, జనగామ కవిత, సరోజిని బాదే అంజలి, బోడ్డుపల్లి శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, నారాయణదాసు, మారుతి పిల్లి, రమేష్, మేతుకు దేవరాజ్, దొమ్మెటీ వాసు, జక్కుల తిరుపతి, నీరటి శ్రీనివాస్, కొడి రామక ృష? చింటూ, కిరన్ జీ, యాసర్ల తిమోతి, కర్రీ ఓదేలు, గుంపుల లక్ష్మి, గుర్రం పద్మ తదితరులు ఉన్నారు.

# రాచకొండ పరిధిలో పెరిగిన ఈ ఏడాది నేరాల సంఖ్య...

2025 క్రైమ్ వార్షిక నివేదికను విడుదల చేసిన సీపీ సుధీర్‌బాబు..



జీడిమెట్ల,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** రాచకొండ పరిధిలో ఈ ఏడాది నేరాల సంఖ్య పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే 4,414 కేసులు నమోదయ్యాయని సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం 2025 క్రైమ్ వార్షిక నివేదికను విడుదల చేశారు. గత ఏడాది 28, 626 కేసులు నమోదు కాగా, 2025లో 33,040 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. కిడ్నాప్ కేసులు 579 నమోదు కాగా, ఫోక్సో కేసులు 1,224 నమోదయ్యినట్టు తెలిపారు. మర్డర్ ఫర్ గెయిన్ కేసులు 3, దోపిడీ 3, దొంగతనాలు 67, ఇళ్లలో చోరీ 589 , వాహనాల చోరీలు 876 , సాధారణ చోరీలు 1, 161 ,హత్యలు 73 , అత్యాచారాలు 330 , వరకట్నం చావులు 12 ,గృహ హింస 782 కేసులు నమోదైనట్లు చెప్పారు. ఈఏడాది 20 కోట్లు విలువైన డ్రగ్స్ స్వాధీనం స్వాధీనం చేసుకుని 668 మంది నిందితులను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. ఇందులో 256 డ్రగ్స్ కేసులు నమోదు చేశామని, ఇందులో 2,090 కిలోల గంజాయి, 35 కిలోల గంజాయి చాక్లలెట్లు, 34 కేజీల హ్యాశిష్ ఆయిల్ , 216 గ్రాముల ఎండీఎంఏ , 10 కిలోల ఓపీఎం, 242 గ్రాముల హెరాయిన్ , 35 కిలోల గసగసాల సామగ్రి సీజ్ చేసినట్లు వివరించారు.

# చెక్ బౌన్స్ కేసులో నేరస్థుడికి జైలు శిక్ష మరియు భారీ జరిమానా...



మంచిర్యాల,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** చెక్ బౌన్స్ నేరంలో నిందితుడికి జూనియర్ సివిల్ జడ్జీ కోర్ట్ బెల్లంపల్లి ఈ రోజు కఠినమైన శిక్ష విధించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాల్టెక్స్ ఏరియా నివాసి బంక కుమార్ పిర్యాధి ఇచ్చిన 12 లక్షల రూపాయల చెక్ బౌన్స్ కావడంతో కేసు నడిచింది. నేరస్థుడు దాసరి విజ్ఞాన్, బూడిదగడ్డ బస్తీ బెల్లంపల్లి నివాసి కేసులో నిందితుడుగా నిలిచాడు. జూనియర్ సివిల్ జడ్జీ కోర్ట్ లో పూర్తి విచారణ మరియు నేరం రుజువు కావడంతో మేజిస్ట్రేట్ జై. ముకేశ్ నేరస్థుడికి 1 సంవత్సరం జైలు శిక్ష మరియు పదిహేను లక్షల రూపాయల జరిమానా విధించారు. కేస్ లో పోలీసుల బాధ్యతను పరిశీలించిన బెల్లంపల్లి వన్ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కే. శ్రీనివాస్ రావు, నేరస్థుడిపై కోర్ట్ కఠినంగా చర్య తీసుకున్నట్లు తెలిపారు.

# కోదండరామస్వామి ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...



రాజన్న సిరిసిల్ల,**ఆకాంక్ష డిసెంబర్ 22 :** కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయానికి నూతన ఆలయ కమిటీని గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందరరేగా ఆలయ శాశ్వత చైర్మన్‌గా చెన్నమనేని వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా తీగల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా దుంపటి నాగరాజ్ ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శులుగా ఊరటి మధుకర్, సైన్ల నాగరాజు, కోశాధికారులుగా వడ్లూరు లక్ష్మణ్, ఊరటి రాజేష్ లను ఎన్నుకున్నారు. సభ్యులుగా ఆలయ కమిటీకి చెందిన అన్ని కుల సంఘాల నాయకులు, అర్చకులు, సలహాదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెన్నమనేని శ్రీ కుమార్ పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఆలయ అభివ ృద్ధి, పూజా కార్యక్రమాల నిర్వహణలో సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయ కమిటీ సభ్యులు, అన్ని కుల సంఘాల నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. శ్రీ కోదండరామస్వామి ఆశీస్సులతో ఆలయం మరింత అభివ ృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ప్రమాదం ఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద కారణాలపై డీసీపీ విచారణ...

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు తీసుకుంటాం...

మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్...

గోదావరిఖని క్రైం, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఇందారం క్రాస్ రోడ్ సమీపంలో ఉదయం మహారాష్ట్ర చంద్రాపూర్ నుంచి వరి నాట్లు వేసేందుకు 22 మంది కూలీలతో సుల్తానాబాద్ వెళ్తున్న ట్రాలీ వాహనం రోడ్డు ప్రక్క పార్క్ చేసి ఉండగా దానిని లారీ వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు చనిపోయారు. 14 మంది గాయపడగా వారిని మెరుగైన చికిత్స కోసం చంద్రపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. అట్టి ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ స్వయంగా సందర్శించి ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదం కి గల కారణాలు అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందరరేగా మాట్లాడిన డీసీపీ ప్రమాదం జరగడానికి ఖచ్చితమైన కారణాలను తెలుసుకోవాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తక్షణమే భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని సూచించారు. డీసీపీ వెంట జైపూర్ ఏసీపీ ఆర్ వెంకటేశ్వర్లు, జైపూర్ సీఐ నవీన్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో పారదర్శకత పాటించాలి...

రామగుండం పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి...

గోదావరిఖని క్రైం, **ఆకాంక్ష డిసెంబర్ 22 :** రామగుండం పోలీస్ స్టేషన్ ను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ కేసులు వివరాలు, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ సంధ్యారాణి ని అడిగి తెలుసుకున్నారు. డీసీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బందిని అన్ని డ్యూటీ లు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ సంధ్య రాణి ఉన్నారు.

# వందల ఏండ్లయినా నేలకూలాయి!



జార్జ్ వాషింగ్టన్. ఈ పేరు చాలామందికి సుపరిచితమే. ఆయనను అమెరికన్లు 'ఫాదర్ ఆఫ్ ద నేషన్' అని పిలుచుకుంటారు. ఇంగ్లండ్‌పై స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించి విజయం సాధించినవాడు. అమెరికా మొట్టమొదటి అధ్యక్షుడు (1789-97). ఆయన విగ్రహాన్ని అమెరికా నగరమైన పోర్ట్‌లాండ్‌లో 200 సంవత్సరాలకు పైగా గడిచిన తర్వాత కూల్చివేశారు. కూల్చింది ఎవరు? ఎందువల్ల? మరొక సుపరిచితమైన పేరు థామస్ జెఫర్సన్. అమెరికాకు మూడవ అధ్యక్షుడు (1801-1809). తనను దేశానికి 'ఫౌండింగ్ ఫాదర్' అంటారు. అమెరికన్ 'డిక్లరేషన్ ఆఫ్ ఇండిపెండెన్స్' ప్రకటనను రూపొందించిన వారిలో ఆయన ముఖ్యుడు. ఆయన విగ్రహాన్ని కూడా 200 ఏండ్లకు కూల్చివేశారు. కూల్చింది ఎవరు? ఎందువల్ల? ఈ రెండు కూల్చివేతలు కూడా 2020వ సంవత్సరంలో జరిగాయి. ఆ పనిచేసింది ప్రధానంగా నల్లజాతి నిరసనకారులు. వారికి అమెరిండియన్లతో పాటు, అభ్యుదయవాదులైన శ్వేత జాతి అమెరికన్లు కూడా తోడయ్యారు. వారు ఆ పని ఎందుకు చేసినట్టు? జార్జ్ ఫ్లాయిడ్ అనే పేరు గుర్తున్నదా? ఐదేండ్లు గడిచిన తర్వాత బహుశా అందరూ మరిచిపోయి ఉం టారు. ఆయన అమెరికాలోని మిన్నియాపోలిస్ నగరానికి చెందిన ఒక సాధారణ నల్లజాతి పౌరు డు. తను చిన్న పొరపాటు ఏదో చేసినందుకు తెల్లజాతి పోలీసులు రోడ్డుపైనే కిందకు పడదోసి గొంతును మోకాలితో నొక్కటం మొదలుపెట్టారు. ఊపిరి ఆడటం లేదని కీచుగొంతుతో అరిచినా వదలలేదు. అట్లా సరిగా 8 నిమిషాల 46 సెకండ్ల పాటు నొక్కిన తర్వాత జార్జ్ ఫ్లాయిడ్‌లో చలనం ఆగిపోయింది. చనిపోయాడు. ఇదంతా ఆ రోడ్డున పోయేవారు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. ఆ ఉదంతం వెంటనే అమెరికాతో పాటు ప్రపంచమంతటా ప్రచారమై తెలిసిపోగా, ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. ఆ నిరసనల మధ్య జరిగిందే జార్జ్ వాషింగ్టన్, థామస్ జెఫర్సన్‌ల విగ్రహాల కూల్చివేతలు. వారికి ఈ ఘటనకు సంబంధం ఏమిటి? ఏమిటంటే, ఆ ఇద్దరు అధ్యక్షులు అమెరికా చరిత్రలో గొప్పవారే. అమెరికన్లకు ఆరాధనీయులే. కానీ తమ కాలంలో నల్లజాతి వారిని కేంద్రంగా చేసుకొని సాగిన 'బానిస వ్యవస్థ'కు వ్యతిరేకులు కాదు. పైగా, స్వయంగా అధ్యక్ష హోదాలోనూ పెద్ద సంఖ్యలో బానిసలను ఖరీదు చేసి నియమించుకున్నారు. ఆ చరిత్రను వందల ఏండ్ల తర్వాత కూడా నల్లవారు మరవలేదు. ఎప్పటికప్పుడు కొత్త తరాల నల్లవారిని సైతం ఆ జ్ఞాపకాలు దహించి వేస్తూనే ఉన్నాయి. మందుగుండు వలె పేలడానికి అనునిత్యం సిద్ధంగానే ఉన్నాయి. అందుకు ఒక చిన్న నిప్పురవ్వ చాలు. జార్జ్ ఫ్లాయిడ్ ఘాతుకమైన హత్య అటువంటి నిప్పురవ్వగా పనిచేసింది. అమెరికన్ చరిత్రలోనే ఎప్పుడూ లేనంతగా తీవ్రమైన నిరసనలు చెలరేగాయి. సుమారు 200 నగరాలలో కర్ఫ్యూ విధించవలసి వచ్చిందంటే పరిస్థితిని ఊహించుకోవచ్చు. నిరసనకారులు 100కు పైగా విగ్రహాలను పడగొట్టడమో, లేక ఆ ఉధ ృతికి భయపడి ఆయా సంస్థల నిర్వాహకులే వాటిని మరొక చోటికి తరలించటమో జరిగింది. ఇది అమెరికా పరిస్థితి కాగా, యూరప్‌తో సహా అన్ని ఖండాలలోనూ ఇవే ద ృశ్యాలు కనిపించాయి. ఇతర దేశాలను కనుగొంటానంటూ బయల్దేరి న ఇటలీ నావికుడు క్రిస్టఫర్ కొలంబస్ (1451-1506) జాతి దురహంకారి, బానిసలను పట్టినవాడు కాగా, ఆయన విగ్రహాలు సైతం ఇందుకు మినహాయింపు కాలేదు. అమెరికాలో బానిసల వినియోగం విస్త ృతంగా ఉండిన దక్షిణాది రాష్ట్రాలను కాన్ఫెడరేట్ స్టేట్స్ అని వ్యవహరిస్తుండగా, ఆ రాష్ట్రాల సైన్యాధిపతులు, ఇతర ముఖ్యుల విగ్రహాలైతే డజన్ల సంఖ్యలో పతనమయ్యాయి. ఆ నిరసనలు కార్చిచ్చు వలె వ్యాపించాయి. జార్జ్ ఫ్లాయిడ్ ఉదంతం జరిగిన వెంటనే 'బ్లాక్ లైవ్స్ మ్యాటర్' అనే నినాదంతో మొదలైన నిరసనల ఉద్యమపు ఒత్తిడితో అమెరికన్ ఫెడరల్ ప్రభుత్వం, పలు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక దిద్దుబాటు చర్యలు తీసుకోవటంతో పాటు కొన్ని కొత్త చట్టాలు కూడా చేయక తప్పలేదు. దీనంతటిలోని పాఠాలు ఏమిటి? చరిత్ర ఎన్నటికీ సజీవమైనదే. వందల ఏండ్లు గడిచినా, వేల ఏండ్లు గడిచినా, ముఖ్యంగా పీడనకు, వివక్షలకు గురైనవారు ఆ చరిత్రను ఎప్పటికీ మరువలేరు. ఒక తరం నుంచి మరొక తరానికి ఆ జ్ఞాపకాలు సంప్రదాయిక వారసత్వం వలె వ్యాపిస్తూనే ఉంటాయి. ఆ చరిత్రకు బలమైన, మౌలికమైన సవరణలు జరిగితే తప్ప, ఆ జ్ఞాపకాల ఇంధనానికి ఏ చిన్న నిప్పు రవ్వ తగిలినా పేలక తప్పదు. ఆమెరికాలో జరిగింది అదే. అది తన ప్రజాస్వామ్యం గురించి, విలువల గురించి, సమాన అవకాశాల గురించి ఎన్నెన్ని గొప్పలు చెప్పుకొన్నా, ముఖ్యంగా నల్లవారితో పాటు ఇతరులపై కొనసాగే వివక్షలు, అణచివేతలు బహిరంగ రహస్యమే. ఆ స్థితిలో జార్జ్ ఫ్లాయిడ్‌పై జరిగిన దారుణంలో ఒక విధంగా ఆశ్చర్యం లేదు. ఆ దరిమిలా చోటు చేసుకున్న పరిణామాలు వాటి తీవ్రత రీత్యా కొత్తవి గాని, యథాతథంగా ఆశ్చర్యం కలిగించేవి కావు. అయితే ఒకటి బాగా గుర్తుంచుకోవాలి. చిరకాలంగా ఎండుగడ్డి తయారై ఉన్నప్పుడు, దానికి నిప్పురవ్వ ఒకటి అంటుకుంటే, ఇక దానిని మండకుండా ఆపటం ఎవరితరం కాదు. నిప్పురవ్వ ఎప్పుడు, ఎందుకు, ఏ రూపంలో వచ్చి పడేదీ ఎవరూ చెప్పజాలరు. వివేకం గలవారు చేయవలసింది ఎండుగడ్డి అంటూ, నిప్పురవ్వలంటూ అసలు తయారుకాకుండా, వచ్చి పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవటమే. ఇప్పుడు ఇదంతా, ఇంత సుదీర్ఘంగా చెప్పుకోవటానికి ప్రేరణ కలిగిస్తున్నవి రెండున్నాయి. ఒకటి, మిలియన్ మార్చ్ సందరరేగా ట్యాంక్‌బండ్ విగ్రహాల విషయంలో జరిగింది. రెండు, రవీంద్రభారతిలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి సంబంధించి. ఈ విగ్రహాల పట్ల తెలంగాణలో గట్టి వ్యతిరేకత ఉంది. వాస్తవం చెప్పుకోవాలంటే ఆ వ్యతిరేకత యథాతథంగా ఆ ప్రముఖుల పట్ల కాదు. సీమాంధ్ర ధనిక వర్గాల ఆర్థిక దోపిడీ, రాజకీయ ఆధిపత్యం, సాంస్క ృతిక అణచివేతలు, ఉద్యమ అణచివేతలు దశాబ్దాల పాటు సాగినందువల్ల ఆ వర్గాల పట్ల ఏర్పడిన వ్యతిరేకతలు ఈ ప్రముఖులపైకి బదిలీ అయ్యాయి. ఆ వర్గాల దుర్మార్గాలను ఈ ప్రముఖులు వ్యతిరేకించకపోవటం, ఆ వర్గాల దోపిడీ వల్ల లభించిన ఫలితాలను పెర్కొలేషన్ థియరీ పద్ధతిలో వీరు కూడా కొంత అనుభవిస్తూ మిన్నకుండటం అందుకు తోడయ్యాయి. అట్లా మిన్నకుండి అనుభవించటం ద్వారా వారు ఆ దోపిడీలో ప్రత్యక్షంగా కాకున్నా పరోక్ష భాగస్వాములయ్యారు. ఇవన్నీ కలవటం వల్లనే ఆ ప్రముఖుల పట్ల కూడా తెలంగాణలో వ్యతిరేకతలు పేరుకున్నాయి. కనుకనే మిలియన్ మార్చ్ సమయంలో అటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. అవి ఆ విగ్రహాలను చూడగానే ఆకస్మికంగా తన్నుకువచ్చిన భావోద్వేగాలు. ఇప్పుడు బాలసుబ్రమణ్యం విషయంలో కనిపిస్తున్నది అందుకు కొనసాగింపు మాత్రమే. ఇక్కడ గమనించవలసిన ముఖ్యమైన విషయం ఒకటున్నది. రెండు సందరాలేలోనూ ఉద్యమ నాయకత్వాలు అటువంటి పిలుపులేమీ ఇవ్వలేదు. జరిగినదంతా సాధారణ ప్రజలు, యువతరం నుంచి వచ్చిన క్షేత్రస్థాయి స్పందనలు. అప్పుడు, ఇప్పుడు కూడా. తమ ధోరణిలో ఆలోచించనందుకు వారు నాయకత్వాలను విమర్శిస్తున్నారు. దీనిని బట్టి, తెలంగాణ సమాజంలో గల భావనలను అర్థం చేసుకోవాలి. ఇకముందు జరగవలసిందేమిటన్నది ప్రశ్న. ఇంతకాలపు చేదు జ్ఞాపకాలు ఇదేవిధంగా కొనసాగకూడదని, జార్జ్ ఫ్లాయిడ్ ఉదంతంలో వలె ఏదో ఒకరోజు విస్ఫోటనం కారాదని భావించినట్టయితే కొన్ని చర్యలు అవసరం. ఆ బాధ్యత ప్రధానంగా సీమాంధ్రులపై ఉంటుంది. తెలంగాణ వైపు నుంచి జరగవలసింది కూడా ఉంటుంది. ఆ ప్రకారం జరగవలసిన మొదటి పని, తెలంగాణలో సీమాంధ్రుల విగ్రహ ప్రతిష్ఠపనలు ఇక పూర్తిగా ఆగిపోవాలి. రెండవది, రవీంద్రభారతి, ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్ వంటి ప్రధాన కేంద్రాలన్నింటా తెలంగాణ ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటుచేయాలి. తెలంగాణ అంతటా చేయాలి. మూడవది తెలంగాణ ప్రముఖుల జాబితాలు తయారుచేసి ప్రకటించాలి. జాబితాల తయారీలో తెలంగాణ సమాజం సూచనలు తీసుకోవాలి. నాల్గవది, తెలంగాణ ప్రముఖుల విగ్రహాలు సరిసమాన సంఖ్యలో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేయాలి. అయిదవది, వీటన్నింటికి టైమ్‌లైన్ ఉండాలి. ఆ మేరకు రెండు ప్రభుత్వాల మధ్య ఒప్పందం జరగాలి ఇట్లా కాకపోతే మరొకవిధంగా. కానీ, తెలంగాణ చారిత్రక, వర్తమాన గాయాల నివారణకు, అవి పెచ్చరిల్లుతూనే పోయి ఏదో ఒక రోజో, లేదా తరచుగానో, జార్జ్ ఫ్లాయిడ్ సందరరేలో వలె ఆకస్మికంగా అగ్ని పర్వతాల వలె పేలకుండా ఉండాలంటే, ముఖ్యంగా సీమాంధ్రులు ఇప్పటికీ అదే ఆధిపత్య ధోరణిని, విజ్ఞతారాహిత్యాన్ని ప్రదర్శించటం గాక, తెలంగాణ ఉద్యమ విజయం నుంచి మొదలైన కొత్త వాస్తవాలను గుర్తించి వ్యవహరించటం అందరికీ మంచిది.

# నాని ప్యారడైజ్ నెక్స్ట్ స్టేట్మెంట్ ఏంటి..? ఎప్పుడు..?



**దసరాతో నానిలోని మాస్ యాంగిల్ ని ప్రజెంట్ చేసిన శ్రీకాంత్ ఓదెల ఈసారి దానికి మించి ప్యారడైజ్ లో చూపించబోతున్నాడు.**

3 జీబఅవ 2025 2:00 టాలీవుడ్ లో వరుస హిట్లతో దూసుకెళ్తున్నాడు న్యాచురల్ స్టార్ నాని. ఈమధ్యనే హిట్ 3 తో మాస్ హిట్ కొట్టాడు నాని. శైలేష్ కొలను హిట్ ఫ్రాంచైజీలో భాగంగా వచ్చిన హిట్ 3 సినిమా కేవలం థ్రిల్లర్ ఆడియన్స్ ని మాత్రమే కాదు కామన్ ఆడియన్స్ ని కూడా మెప్పించింది. నానికి ఉన్న ఫ్యాన్ బేస్ ఈ సినిమాకు ప్లస్ అయ్యేలా చేసింది. అందుకే సినిమా మంచి వసూళ్లతో విజయ దుందుంభి మోగించింది. ఇక నాని నెక్స్ట్ సినిమా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో వస్తుంది. ప్యారడైజ్ అంటూ రాబోతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ స్టేట్మెంట్ ఆడియన్స్ కి పూనకాలు తెప్పించింది. %శూశ్రీంశీ =ఝు౦% - తెలుసు కదా... టిల్లు మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా..! దసరాతో నానిలోని మాస్ యాంగిల్ ని ప్రజెంట్ చేసిన శ్రీకాంత్ ఓదెల ఈసారి దానికి మించి ప్యారడైజ్ లో చూపించబోతున్నాడు. శ్రీకాంత్ ఓదెల మార్క్ మాస్ ఎంటర్టైనర్ గా ప్యారడైజ్ రాబోతుంది. ఐతే ఈ సినిమాలో నాని క్యారెక్టరైజేషన్ కెరీర్ బెస్ట్ గా ఉంటుందని అంటున్నారు. నాని ఇప్పటివరకు చేసిన పాత్రలన్నీ ఒక లెక్క అయితే ప్యారడైజ్ లో మరో లెక్క అంటున్నారు. నాని ప్యారడైజ్ సినిమా నుంచి నెక్స్ట్ స్టేట్మెంట్ ఎప్పుడు వస్తుందో అని ఫ్యాన్స్ వెయిటింగ్ లో ఉన్నారు. %శూశ్రీంశీ =ఝు౦% - కుబేర: దేవి హై వోల్టేజ్ బీట్స్ లో 'అనగనగా కథ' ప్యారడైజ్ ఫస్ట్ స్టేట్మెంట్ అంటూ వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. ముఖ్యంగా సినిమా నేపథ్యం రా అండ్ రస్టిక్ మూవీగా వస్తుందన్న విషయాన్ని క్లారిటీగా చూపించారు. నాని జడలతో కనిపించడం కూడా ఫ్యాన్స్ ఊహలకు అందలేదు. శ్రీకాంత్ ఓదెల ప్యారడైజ్ విషయంలో చాలా సర్ ప్రైజ్ లు ఉన్నాయట. ఇక సినిమాలో నటిస్తున్న మిగతా కాస్ట్ అండ్ క్రూ ఎవరన్నది చూడాలి. నాని ప్యారడైజ్ సినిమాను నెక్స్ట్ ఇయర్ మార్చి రిలీజ్ లాక్ చేశారు. ఐతే ఈ సినిమాలో హీరోయిన్ ఎవరు.. ప్రతినాయకుడి పాత్రలో ఎవరు నటిస్తున్నారు లాంటి వార్తలపై క్లారిటీ రావాల్సి ఉంది. నాని మాత్రం ప్యారడైజ్ తో చాలా పెద్ద ప్లానింగ్ లో ఉన్నాడని అర్థమవుతుంది. దసరా సినిమా నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి. ఈ సినిమా తర్వాత నాని సుజిత్ డైరెక్షన్ లో ఒక సినిమా లైన్ లో పెట్టాడు. పవన్ కళ్యాణ్ తో చేస్తున్న ఓజీ సినిమా పూర్తి కాగానే సుజిత్ నాని కాంబో సినిమా సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తుంది.

## దీపికా ఇక్కడ తగ్గిందా?



అల్లు అర్జున్ నటిస్తున్న సినిమా టాలీవుడ్‌లో భారీ హైప్‌ను సృష్టిస్తోన్న విషయం తెలిసిందే. 3 జీబఅవ 2025 9:49 అల్లు అర్జున్ నటిస్తున్న సినిమా టాలీవుడ్‌లో భారీ హైప్‌ను సృష్టిస్తోన్న విషయం తెలిసిందే. 'పుష్ప 2: ది రూల్' సక్సెస్ తర్వాత, అట్లీ డైరెక్షన్‌లో సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా యాక్షన్ డ్రామా రూ. 800 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. 'పారలల్ యూనివర్స్' జానర్‌లో రూపొందుతోందని, అల్లు అర్జున్ ట్రిపుల్ రోల్‌లో కనిపించనున్నాడని ఇప్పటికే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమా 2026 చివరిలో విడుదల కానుంది, దీని కోసం అల్లు అర్జున్ జూనియర్ ఎన్టీఆర్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్‌తో ఫిజికల్ ట్రైనింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఇక దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సమాచారం. ఇంతకుముందు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ సరసన 'స్పిరిట్' సినిమాలో నటించే అవకాశాన్ని దీపికా కోల్పోయింది. 'స్పిరిట్' నుంచి ఆమె తప్పుకోవడానికి రూ. 20 కోట్ల రెమ్యునరేషన్, 15% షేర్ డిమాండ్ చేయడమే కారణమని చర్చలు జరిగాయి.

కుబేర: దేవి హై వోల్టేజ్ బీట్స్ లో 'అనగనగా కథ' ఆమె డిమాండ్స్‌ను వంగా తిరస్కరించడంతో ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుందని సమాచారం. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్-అట్లీ సినిమాలో చేరడం దీపికాకు మరో భారీ అవకాశంగా మారింది. ఈ సినిమాలో జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, భాగ్యశ్రీ బోర్సే వంటి హీరోయిన్లు కూడా నటిస్తున్నారని సమాచారం. స్టార్ హీరోయిన్లతో రూపొందుతున్న ఈ సినిమాలో చేరడానికి దీపికాకు ఎలాంటి అభ్యంతరం లేదని, ఒక భారీ తెలుగు ప్రాజెక్ట్‌లో భాగం కావాలనే ఆమె ఈ సినిమాను ఎంచుకుందని అంటున్నారు. వీరమల్లు.. ఆ విషయంలో నిర్మాత పర్ఫెక్ట్ డిసిషన్! అయితే, ఈ సినిమా కోసం ఆమె రెమ్యునరేషన్ గురించి సస్పెన్స్ నెలకొంది. లేటెస్ట్ బజ్ ప్రకారం, దీపికాకు ఈ సినిమాలో ఎలాంటి షేర్ ఇవ్వడం లేదని, ఆమె 'కల్కి 2898 ' సినిమాకు తీసుకున్న రెమ్యునరేషన్‌నే ఈ సినిమాకు కూడా తీసుకుంటుందని తెలుస్తోంది. 'కల్కి 2898' కోసం ఆమె రూ. 15 కోట్లు ం తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఈ రెమ్యునరేషన్ విషయంలో ఆమె ఎందుకు తగ్గిందని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. బహుశా స్పిరిట్ డేట్స్ కంటే 22 సినిమా డేట్స్ తక్కువ అడిగి ఉంటారనే కామెంట్స్ వస్తున్నాయి. అలాగే ఆమె డిమాండ్స్ కి కొన్నింటికి ఓకే చెప్పి ఉండవచ్చని మరో వాదన. ఏదేమైనా స్పిరిట్ తో వచ్చిన నెగిటివ్ వైబ్ ను పోగొట్టుకునేలా.. వెంటనే మరో పెద్ద సినిమా చేయాలని ఆలోచించి ఉండవచ్చు అని మరికొందరు అంటున్నారు.

ట్రెండింగ్: ట్యాలెంటెడ్ డైరెక్టర్ లోపం ఎక్కడుంది? ఇక ఈ సినిమా కోసం అల్లు అర్జున్, దీపికా లుక్స్‌పై టీమ్ ఇప్పటికే పనిచేస్తోంది. అట్లీ ఈ సినిమాను ఒక ఫ్రాంచైజీగా మార్చే ఆలోచనలో ఉన్నాడని, హాలీవుడ్ టీమ్‌తో భారీ స్థాయిలో తెరకెక్కుతోందని సమాచారం. ఇక షూటింగ్ జూన్ 2025లో ప్రారంభమవుతుంది. మొత్తంగా, '%బూూ%22' సినిమా దీపికా-అల్లు అర్జున్ కాంబోతో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది.



## అల్లు హీరో ఈసారి గట్టిగా ప్లాన్ చేయాల్సిందే..!

**అల్లు ఫ్యామిలీ హీరో అల్లు శిరీష్ కెరీర్ లో సరైన సక్సెస్ లేక సతమతమవుతున్నాడు.**

అల్లు ఫ్యామిలీ హీరో అల్లు శిరీష్ కెరీర్ లో సరైన సక్సెస్ లేక సతమతమవుతున్నాడు. ఓ పక్క అల్లు అర్జున్ హిట్టు మీద హిట్టు కొట్టడమే కాదు పుష్ప రాజ్ పాత్రతో తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మొదటి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డ్ కూడా తీసుకొచ్చాడు. అలాంటి హీరో ఇంట్లో ఉండి కూడా శిరీష్ హీరోగా సక్సెస్ అవ్వలేకపోతున్నాడు. గౌరవం సినిమాతో ఎప్పుడో 2013 లోనే తెరంగేట్రం చేసిన అల్లు శిరీష్ ఎంట్రీ ఇచ్చి పుష్కర కాలం అవుతున్నా కూడా ఇప్పటికీ కెరీర్ స్ట్రాంగ్ చేసుకోలేదు. వెనక అల్లు అరవింద్ లాంటి స్టార్ ప్రొడ్యూసర్ ఉన్నా కూడా శిరీష్ కెరీర్ సక్సెస్ ట్రాక్ ఎక్కకపోవడం విశేషం. రాజా సాబ్ రిలీజ్ డేట్ ఫిక్స్.. అంచనాలు పెంచేసిన మారుతి అల్లు శిరీష్ తన ప్రయత్నాలు తాను చేస్తున్నా కూడా అవేవి ఆడియన్స్ కి ఎక్కట్లేదు. కెరీర్ లో కొత్త జంటతో జస్ట్ ఓకే అనిపించుకున్న శిరీష్, శ్రీరస్తు శుభమస్తు సినిమాతో సక్సెస్ అందుకున్నాడు. ఆ తర్వాత ఒక్క క్షణం, ఏబిసిడి, ఊర్వశివో రాక్షసివో ఇలా చేసిన సినిమాలన్నీ కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. సినిమా సినిమాకు రెండు మూడేళ్లు గ్యాప్ తీసుకుంటున్నా కూడా సక్సెస్ ఫాం లోకి రావట్లేదు అల్లు శిరీష్. చివరగా లాస్ట్ ఇయర్ బడ్డీతో మరోసారి తన లక్ టెస్ట్ చేసుకున్నాడు అల్లు శిరీష్. ఐతే అల్లు శిరీష్ నెక్స్ట్ సినిమా ప్రయత్నాల్లో ఉన్నారని తెలుస్తుంది. ఈసారి ఒక డిఫరెంట్ అటెంప్ట్ తో ఆడియన్స్ అందరినీ తన వైపుకి తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడట. సినిమా స్క్రిప్ట్ దశలోనే సర్ ప్రైజింగ్ గా ఉందని ఫిల్మ్ నగర్ టాక్. ఐతే ఈ సినిమా దర్శకుడు ఎవరు ఎలాంటి కాంబినేషన్ లో సినిమా వస్తుంది అన్న విషయాలు త్వరలో తెలుస్తాయి. %శూశ్రీంశీ =ఝు౦% - తెలుసు కదా... టిల్లు మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా..! అల్లు ఫ్యామిలీ హీరోగా శిరీష్ తను కూడా స్టార్ మెటీరియల్ అని ప్రూవ్ చేసుకోవాలని దాదాపు 12 ఏళ్లుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. ఐతే కరెక్ట్ లైన్ అన్నది దొరక్క ఇన్నాళ్లు ఇబ్బంది పడ్డాడు. ఐతే నెక్స్ట్ సినిమా తన క్యారెక్టరైజేషన్ ఇంకా సినిమా అంతా వేరే లెవెల్ లో ప్లాన్ చేస్తున్నాడట. సో తప్పకుండా ఈ సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. మరి అల్లు శిరీష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏం అవుతుంది అన్నది చూడాలి.

## వాళ్లు బ్రెయిన్ వాష్ చేయడం వల్లే మళ్లీ ఇండస్ట్రీకి వచ్చా



చైల్డ్ ఆర్టిస్ట్ నిత్యా శెట్టి అందరికీ పరిచయస్తురాలే. కోడి రామకృష్ణ తెరకెక్కించిన దేవుళ్లు సినిమాలో బాల నటిగా నటించి ఎంతో మంచి ప్రశంసలు అందుకున్న నిత్యా ఆ తర్వాత లిటిల్ హార్ట్స్, దాగుడు మూతలు దండాకోర్ తో పాటూ పలు సినిమాల్లో నటించింది. **3 జీబఅవ 2025 12:00** చైల్డ్ ఆర్టిస్ట్ నిత్యా శెట్టి అందరికీ పరిచయస్తురాలే. కోడి రామకృష్ణ తెరకెక్కించిన దేవుళ్లు సినిమాలో బాల నటిగా నటించి ఎంతో మంచి ప్రశంసలు అందుకున్న నిత్యా ఆ తర్వాత లిటిల్ హార్ట్స్, దాగుడు మూతలు దండాకోర్ తో పాటూ పలు సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హీరోయిన్ గా మారి నువ్వు తోపురా, ఓ పిట్టకథ లాంటి సినిమాలు చేసింది. తెలుగులో పాటూ కోలీవుడ్ లో కూడా నిత్యా సినిమాలు చేసింది. అక్కడ కూడా బాలనటిగా కొన్ని సినిమాలు చేసింది. చిన్నప్పుడు బాలనటిగా పలు సినిమాలు చేసిన నిత్యా ఆ తర్వాత చదువుల కోసం తన యాక్టింగ్ కెరీర్ కు ఫుల్ స్టాప్ పెట్టింది. బాగా చదివి జాబ్ కూడా చేసిందట. ఈ విషయాన్ని స్వయంగా నిత్యా శెట్టి రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. - తెలుసు కదా... టిల్లు మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా..! తాను చిన్నగా ఉన్నప్పుడు మొదట్లో డాక్టర్ అవాలనుకుందట నిత్యా. కానీ తన చుట్టాల్లో ఒక డాక్టర్ ఉన్నారట. అతను డాక్టర్ అంటే లైఫ్ లాంగ్ చదువుతూనే ఉండాలని చెప్పడంతో దాన్ని వదిలేసి బిటెక్ లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ చేశానని చెప్పింది. చదువయ్యాక కూడా తనకు యాక్టర్ అవాలనే ఆసక్తి కానీ, ఆలోచన కానీ లేదని నిత్యా శెట్టి తెలిపింది. అందుకే స్టడీస్ అయిపోయాక ఇన్ఫోసిస్ లో జాబ్ వస్తే మైసూర్ వెళ్లి జాబ్ లో జాయిన్ అయ్యానని, జాబ్ చేస్తూనే ఇస్రో ఎగ్జామ్ కూడా రాసి పాసయ్యానని, ఇస్రోలో ఆఫర్ వస్తే వద్దనుకుని ఇన్ఫోసిస్‌లోనే ఉండిపోయానని, ఇన్ఫోసిస్ లో ఎంప్లాయ్ అవార్డ్స్ కూడా అందుకున్నానని, అక్కడ ఆఫీస్ లో ని కొలీగ్స్ నువ్వు ఒకప్పుడు ఆర్టిస్టువి కదా సినిమాలు చేసుకోవచ్చు కదా అని బ్రెయిన్ వాష్ చేయడంతో జాబ్ కు రిజైన్ చేసి ఇండస్ట్రీకి వచ్చానని చెప్పుకొచ్చింది నిత్యా.

## అఖిల్ పెళ్లి తరువాత.. అక్కినేని వారి మరో గ్రాండ్ ప్లాన్

**అక్కినేని కుటుంబంలో మరోసారి వివాహ వేడుకలు సందడి చేయనున్నాయి. యువ హీరో అఖిల్ అక్కినేని తన ఫియాన్సీ జైనబ్ రవ్జీతో జూన్ 6న వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నాడు.**



అక్కినేని కుటుంబంలో మరోసారి వివాహ వేడుకలు సందడి చేయనున్నాయి. యువ హీరో అఖిల్ అక్కినేని తన ఫియాన్సీ జైనబ్ రవ్జీతో జూన్ 6న వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నాడు. ఈ వివాహం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనుంది, ఇది అక్కినేని కుటుంబానికి ప్రత్యేకమైన వేదిక. గతంలో నాగచైతన్య-శోభిత ధూళిపాళ వివాహం కూడా ఇక్కడే జరిగింది. జైనబ్ ప్రముఖ పారిశ్రామికవేత్త జుల్ఫీ రవ్జీ కుమార్తె, ఆమె ఒన్స్ అపాన్ ది స్కిన్ అనే స్కిన్‌కేర్ బ్రాండ్‌తో ఎంట్రప్రెన్యూర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. రాజా సాబ్ రిలీజ్ డేట్ ఫిక్స్.. అంచనాలు పెంచేసిన మారుతి ఈ వివాహం కోసం అక్కినేని కుటుంబం ఇప్పటికే ఏర్పాట్లలో బిజీగా ఉంది. నాగార్జున, అమల దంపతులు జూన్ 1న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వివాహానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జైనబ్ తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు, ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. వివాహం ఒక ప్రైవేట్ సెరిమోనీగా జరగనుంది, కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య ఈ శుభకార్యం జరుపుకోవాలని నాగార్జున దంపతులు నిర్ణయించారు. అయితే, ఈ వివాహం తర్వాత భారీ రిసెప్షన్‌తో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. లేటెస్ట్ సమాచారం ప్రకారం, అఖిల్ వివాహ రిసెప్షన్ జూన్ 8న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా జరగనుంది. ఈ రిసెప్షన్‌లో టాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి పలువురు సినీ ప్రముఖులు, నటీనటులు, దర్శక నిర్మాతలు హాజరవుతారని తెలుస్తోంది. అక్కినేని కుటుంబం ఇప్పటికే ఇండస్ట్రీ జనాలకు ఆహ్వానాలు పంపడం ప్రారంభించింది. %శూశ్రీంశీ =ఝు౦% - తెలుసు కదా... టిల్లు మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా..! ఈ రిసెప్షన్‌లో చిరంజీవి, అల్లు అర్జున్, రామ్ చరణ్, మహేష్ బాబు, ప్రభాస్ వంటి స్టార్ హీరోలు హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం. రిసెప్షన్ కోసం అన్నపూర్ణ స్టూడియోస్‌ను భారీగా అలంకరించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ తెలుగు ఆహార విందుతో పాటు, లైవ్ మ్యూజిక్, డాన్స్ పెర్ఫార్మెన్స్‌లు కూడా ఉండనున్నాయని టాక్. అఖిల్-జైనబ్ జంట కోసం స్పెషల్ ఫోటో షూట్, గ్రాండ్ ఎంట్రీని కూడా ప్లాన్ చేస్తున్నారు. ఈ రిసెప్షన్ టాలీవుడ్‌లో ఒక భారీ ఈవెంట్‌గా నిలవనుందని అంటున్నారు. అఖిల్ ప్రస్తుతం తన తదుపరి చిత్రం 'లెనిన్' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. మురళీ కిషోర్ అబ్బూరి డైరెక్షన్‌లో రాయలసీమ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ చిత్రం దసరా సీజన్‌లో విడుదల కానుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com